ఈవిఎం గోడౌన్ వద్ద నిరంతరం
## అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ ఆర్వి కర్ణన్



8లో...

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 35




# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 19, ఏప్రిల్ 2023

16 పేజీలు


## దాహం తీర్చని
# జీవనది

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం సమీపంలోని ఎల్లంపల్లి వాటర్ బ్యారేజీ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆగకుండా ఇక్కడి తెలంగాణ జీవనది కాళేశ్వరం నుంచి రాష్ట్రం అంతటా నీరు సరఫరా అవుతోంది. ఇంత గొప్ప జల కేంద్రం అయిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పరిసర ప్రాంతాలలో ప్రజలకు మాత్రం తాగునీటి కొరత తీరడం లేదు.

రామగుండంలో
రెండు రోజులకు ఒక్కసారి నీటి సరఫరా

మున్సిపాలిటీలో అదే తంతు

సింగరేణికి కలుషిత నీరే దిక్కు

హైదరాబాద్‌కు ఇక్కడి నుంచే పుష్కలంగా నీరు

ప్రజాప్రతినిధులు పట్టించుకోరు

అధికారులు వినిపించుకోరు

2లో..







## వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నహాలు

యాసంగిలో జిల్లాలో 259 కొనుగోలు కేంద్రాలు

కొనుగోలు కేంద్రాల నుంచి నేరుగా రైస్‌మిల్లులకే

ఇప్పటికే రోడ్లపై, కేంద్రాలలో కుప్పలుగా ధాన్యం

కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్న రైతులు

వారం, పది రోజుల్లో
అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామంటున్న అధికారులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: వరికోతలు ప్రారంభమయ్యాయి. రైతులు ఇప్పటికే కోసిన వరి ధాన్యాన్ని చాల చోట్ల రోడ్లపై, కొనుగోలు కేంద్రాలలో కుప్పలుగా పోశారు.

2లో...




2లో..

కలెక్టర్
డాక్టర్ ఎస్.సంగీత
సత్యనారాయణ



## ఆరోగ్య కేంద్రాల ద్వారా మహిళలకు విస్తృతమైన వైద్య సేవలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా జిల్లాలో ఉన్న మహిళలకు విస్తృతమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు.

2వ పేజీలో...

## కాన్పు చేసి కడుపులో
# కాటన్ మరిచారు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఓ మహిళకు కాన్పు చేసిన డాక్టర్లు కడుపులోనే కాటన్ క్లాత్ మరిచారు. వైద్యుల నిర్లక్ష్యంతో కడుపునొప్పితో 16 నెలలు నరకయాతన అనుభవించిన బాలింత ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లి స్కానింగ్ తీయించుకోగా అసలు విషయం బయటకు వచ్చింది.

16 నెలలు నరకయాతన అనుభవించిన మహిళ

జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం

# దాహం తీర్చని జీవనది



మొదటి పేజి తురువాయి..

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రాజధాని నగరం అయిన హైదరాబాద్ మహానగరానికి మంచినీటి సమస్య పరిష్కారం కోసం శ్వాత పరిష్కార మార్గాన్ని ఆలోచించి 2006వ సంవత్సరంలో రామగుండం మండలం ఎల్లంపల్లిలో గోదావరి ఒడ్డున ఒక 20 టిఎంసిల సామర్థ్యం గల ప్రాజెక్ట్ రూపకల్పన చేయించారు. ఆ ప్రాజెక్ట్ చూస్తుండగానే పూర్తి చేశారు. ఈ ఎల్లంపల్లి నీటిని శుభ్రం చేయించి షామీర్ పేట్ వద్ద ఒక మాజీ భారత రాష్ట్ర పతి అబ్దుల్ కలాం పేరుతో ఒక నీటి పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయించి వాటిలో హైదరాబాద్ నగరానికి నీరు ఆ రోజు నుంచి ఇప్పటికీ మాత్రమే కాకుండా రానున్న మరో నాలుగు దశాబ్దాల వరకు నీటి సమస్యల తలెత్తకుండా ఉరండేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించారు. డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆ ప్రణాళిక ప్రకారం ఆ తర్వాత రాష్ట్రంలో వచ్చిన రాజకీయ పరిహానాలు ఏదైనా ఇప్పటి వరకు కోటి చిల్లర ప్రజలకు నీరు అందిస్తుంది. కానీ రామగుండం ప్రజాప్రతినిధుల ఆలోచన, వారి దూరదృష్టి ప్రజలకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా రూపొందించలేక పోయారు. ఇక అప్పటి నుంచి ప్పటి వరకు వచ్చిన నాయకులు ఎవరూ కూడా ప్రజల ప్రధాన సమస్యలలో ప్రధానంగా తాగునీటి సౌకర్యం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదని మనకు స్పష్టంగా కనిపిస్తుంది. రామగుండం



మున్సిపల్ పరిధిలో ఉన్న గ్రామాలతోపాటు నగర కార్పొరేషన్‌లోని 50 డివిజన్లలో కూడా ఒక రోజు తాగునీటి సౌకర్యం రెండు రోజులకు ఒకసారి మాత్రమే నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం నగర కార్పొరేషన్ పరిధిలో దాదాపు 40వేల పంపు కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో ప్రతి కనెక్షన్ ప్రతి నెల ఈ 40వేల మంది వినియోగదారుల నుంచి నెలకు 100 రూపాయలు మున్సిపాలిటీకి చెల్లిస్తారు. ఆ విధంగా 40లక్షల రూపాయలు నీటి పన్ను రూపేనా నగర పాలక సంస్థ వసూలు చేస్తుంది. ప్రజల నుంచి ఒక రోజు నీటి సరఫరా చేసి మరో రోజు నీటి సరఫరా చేయకుండా వందల రూపాయలు వసూలులో మాత్రం ఎలాంటి మినహాయింపులు లేకుండా సంవత్సరాల నుంచి వసూలు నడిపిస్తున్నారు. ఇందులో కేవలం 25శాతం మంది ప్రజలకు మాత్రమే ప్రతి రోజు నీరు సరఫరా జరుగుతుంది. ఇది మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలోని ప్రజల పరిస్థితి, ఇక సింగరేణి ప్రాంత ప్రజల పరిస్థితి అయితే మరీ అధ్వాన్నం అని చెప్పవచ్చు. ఎందుకంటే వర్షాకాలంలో వరద నీరు, ఇక ఎండాకాలం వేసవి కాలంలో నీరు లేక కానీ ప్రస్తుతం నీరు పుష్కలంగా ఉంది. కాళేశ్వరం ప్రజల కోసం నిర్మించిన సుందిళ్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ అంతా మన గోదావరిలోనే నిండి ఉంటుంది. ఈ నీరు ఫిల్టర్ కాకుండా మురుగు నీరు లేదా కలుషిత నీరు సరఫరా చేస్తారు. అది రామగుండం ప్రాంతంలోని కార్మికులకు ఒక విధంగా నీరు సరఫరా జరుగుతుండగా, అధికారులకు మంచి ఫిల్టర్ నీరు సరఫరా అవుతుంది. ఇక అధికారులు ఎందుకు పట్టించుకుంటారు. ఇక ప్రజాప్రతినిధులకు సర్వసాధారణమైన విషయమే కదా. అందుకే ఈ ప్రాంతంలో నీటిని శుద్ధి చేసే ఆర్ఓ ఫిల్టర్ వేలాది రూపాయలు వెచ్చించి ఇంట్లో బిగించుకుంటున్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రజల పరిస్థితి ఇంత దయనీయంగా ఉంది.

# వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నహాలు

మొదటి పేజి తురువాయి..

ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో వడ్ల కొనుగోలుకు యంత్రాంగం చురుకుగా ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 259 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 3 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు 2060 రూపాయలు, సాధారణ రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు 2040 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించింది. మొత్తం కొనుగోలు కేంద్రాలు 259 కాగా ఇందులో ఐకెపి 47పిఎసిఎస్ 196, డిసిఎంఎస్ 12, మెప్మా 4 కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు శరవేగంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వెంటనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి, సంస్థ మేనేజర్‌లు ప్రతి రోజు కేంద్రాల ఇంచార్జీలతో రివ్యూ చేసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో వడ్ల కొనుగోలు కోసం 6254 టార్పలిన్‌లు, 816 తూకపు యంత్రాలు, 620 మాయిశ్చర్‌మెషిన్‌లు, 622 పాడి క్లీనర్‌లు అందుబాటులో ఉన్నాయి. స్థానిక తహసీల్దార్‌లు తమ మండల పరిధిలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికంగా స్టాక్ ఉన్న కేంద్రాలలో వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద షేడ్‌నైట్, తాగునీరు అందుబాటులో ఉంచనున్నారు. 40 డిగ్రీల సెల్సియస్ పైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున రైతులు, సిబ్బందికి వడదెబ్బ తగలకుండ ఒఆర్ఎస్ ప్యాకెట్లు కూడ అందుబాటులో ఉంచనున్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ వద్ద 45 లక్షల గన్ని సంచులు త్వరగా కొనుగోలు కేంద్రాలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లీగల్ మెట్రోలజీ అధికారులు అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించి తూకం వసే బరువులు పరిశీలించనున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన దాన్యాన్ని వేగంగా రైస్‌మిల్లులకు తరలించేందుకు, డౌన్‌లోడ్ అయ్యేందుకు మిల్లుల వద్ద ఇంచార్జీలను నియమించారు. దాన్యాన్ని కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలను సమకూర్చుకుంటున్నారు. కాగా ఇప్పటికే వరికోతలు పూర్తయిన రైతులు కొంతమంది రైస్‌మిల్లర్లకు తమ దాన్యాన్ని విక్రయిస్తున్నారు. జిల్లాలో 1.70 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. జిల్లాలోని గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, తంగళపల్లి, చందుర్తి, కోనరావుపేట, బోయినపల్లి, రుద్రంగి మండలాలలో హార్వెస్టర్‌లతో కోతలు కోస్తున్నారు. వరి కోతలు పూర్తయిన రైతులు కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో, రోడ్లపై దాన్యం కుప్పలు కుప్పలుగా పోయడం కనిపిస్తోంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో మాత్రమే ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంబించారు. వారం పది రోజుల్లో మొత్తం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం రైస్‌మిల్లులు 89 ఉన్నాయి. ఇందులో 29 పారాబాయిల్డ్ మిల్లులు, 60 రా రైస్‌మిల్లులున్నాయి.



## వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### - జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్



జిల్లాలో వారం, పది రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తామని జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ ఎజి తెలిపారు. జిల్లాలో మొత్తం 259 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తేవలన్నారు. అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తమ దాన్యాన్ని విక్రయించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గూడెం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించామన్నారు. త్వరలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు దర ఏగ్రేడ్ క్వింటాల్‌కు 2060, సాదారణ రకం క్వింటాల్‌కు 2040 రూపాయలు పొందాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు విస్తృతమైన వైద్య సేవలు

మొదటి పేజి తురువాయి..

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



మంగళవారం పెద్దపల్లిలోని చీకురాయి రోడ్డులో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహద పడుతాయని అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని, యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. అవసరమైన వైద్య చికిత్స కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా ఫాలోప్ చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య మహిళా కేంద్రం ఇన్‌ఛార్జి డాక్టర్ స్వప్న, ఎఎన్ఎంలు, ఆశాలు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు, సంబంధిత సిబ్బంది తదితరులున్నారు.

## కాన్పు చేసి కడుపులో

# కాటన్ మరిచారు

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన నవ్యశ్రీ డెలివరీ కోసం 2021 డిసెంబర్ 29న జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది.డాక్టర్లు సిజేరియన్ డెలివరీ చేయగా మగ శిశువుకు జన్మనిచ్చింది.తర్వాత డిశ్చార్జీ అయి ఇంటికి వెళ్లిన ఆమెకు కొద్ది రోజుల్లోనే కడుపు నొప్పి లేవడం,తిన్నా అరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడింది.దీంతో చికిత్స కోసం దగ్గరలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లగా అక్కడ డాక్టర్లు సూచన మేరకు స్కానింగ్ చేశారు.అందులో కడుపులో కాటన్ క్లాత్ ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు.పరిచయం ఉన్న ఓ డాక్టర్ సలహా మేరకు నవ్యశ్రీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది.వారం రోజుల క్రితం డాక్టర్లు సర్జరీ చేసి క్లాత్‌తో పాటు ఇన్ఫెక్షన్‌తో ఏర్పడ్డ గడ్డలను తొలగించారు.

**జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనపై కలెక్టర్ సీరియస్..:** కడుపులో కాటన్ క్లాత్ మరిచిపోవడంతో ఇన్ఫెక్షన్‌కు గురైన మహిళ ఘటనపై జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సీరియస్ అయ్యారు.ఇలాంటి ఘటన జరగడం బాధకరమని,పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.డిశ్చార్జ్అయి ఇంటికి వెళ్లింది.బాధితురాలికి సర్జరీ చేసిన డాక్టర్లును నిలదీసేందుకు కుటుంబ సభ్యులు రెండు,మూడు రోజులపాటు ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు.డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగారు.

## వైద్యులపై చర్యలు తీసుకోవాలి.... నవ్యశ్రీ బాధితురాలు



హాస్పిటల్‌కు వెళ్లి స్కానింగ్ చేయించుకుంటే కడుపుల కాటన్ క్లాత్ ఉన్నట్లుగా డాక్టర్లు గుర్తించారని,ఆపరేషన్ చేసి కాటన్ క్లాత్‌తో పాటు ఇన్ఫెక్షన్ గడ్డలు తొలగించారు.నిర్లక్ష్యంగా డెలివరీ చేసిన సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.కాగా మాతాశిశు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంతో గర్భిణీలు,బాలింతలు,ఆరుగురు మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే.



# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు రెండున్నర సంవత్సరాల నుంచి ఇంత వరకు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు పూర్తి స్థాయిలో రాని పరిస్థితి కనిపిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపైన ఎందుకు ఇంత చిన్న చూపు అని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రావాలని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు దండుకుంటున్న పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన పీజులు తీసుకోకుండా వారికి నచ్చిన రీతిలో లక్షల రూపాయల



ఫీజులు తీసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా గురుకులాలలో సమ్మర్ క్యాంప్ పేరిట విద్యార్థులకు తరగతులు నిర్వహించడాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాల ప్రశాంత్, సీపల్లి రవీందర్, ఉపాధ్యక్షులు ఆర్ల సందీప్, అభి, విజ్ఞాన్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాలు విస్తృత ప్రచారం కోసమే ఆత్మీయ సమ్మేళనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసే అందుకే ఆత్మీయ సమ్మేలాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలో అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం రాములపల్లి,ముప్పిటితోట గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలుముల సౌమ్య ఐలయ్యయాదవ్,నాయకులు ప్రవీణ్, అనిల్, వినోద్, సంజీవరెడ్డి, కోమల్‌రెడ్డి, పొన్నం సంపత్,సిద్ధి తిరుపతి, సమ్మయ్య,



ఉపసర్పంచ్ శైలజ, గ్రామశాఖ అధ్యక్షుడు గొల్ల లక్ష్మణ్, చెవుల అజయ్, సంపత్,వెంకటయ్య,లక్ష్మయ్య,రాజయ్య,రాములు,రాయమల్లు,వెంకట్రావు,కొమురయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఒడేడు గ్రామానికి చెందిన జిల్లెల్ల శిరీష, సముద్రాల ఒదెలు, నాగుల శ్వేత ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా జిల్లెల్ల శిరీషకు 12వేలు, సముద్రాల ఒదెలుకు 12వేలు, నాగుల శ్వేతకు 12వేల రూపాయల చొప్పన చెక్కులు మంజూరు అయ్యాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఒడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, ముత్తారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రత్న కొమురయ్య చెక్కులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు ఎండి.రజాక్, గ్రామ శాఖ కిసాన్ సెల్ అధ్యక్షుడు అల్లాడి గోపాల్ రావు, ఉపాధ్యక్షుడు సుదాడి సంపత్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల సత్యనారాయణ రావు, అల్లాడి నర్సింగ రావు, బోయిన రాజనర్సయ్య, చేరాల వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు నరేష్, మల్లయ్య, ఎండి.అకుంశం, కిషన్ రావు, సంపతి, రాజయ్య తదితరులున్నారు.

# జలపతిని అభినందించిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కు తిమ్మాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరిని కో ఆర్డినేషన్ చేసి అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలిన సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘం నాయకులు పారునంది జలపతిని మంగళవారం క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది.

# ప్రమాద సమయాలలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ కీలకం

## - పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రమాద సమయాలలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ కీలకమని పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ అన్నారు. సిపిఆర్ విధానాల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని సిపి రెమారా రాజేశ్వరీ ఆదేశాల మేరకు రాష్ట్ర రోడ్డు సేఫ్టీ ఆర్ఐ వైవి.ప్రతాప్, ఇఎంఆర్ఐ ప్రతినిధి సుమన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో సిపిఆర్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ రాష్ట్ర రోడ్డు సేఫ్టీ ఆర్ఐ వైవి.ప్రతప్, ఇఎంఆర్ఐ సిబ్బంది, 30 మంది డ్రైవర్స్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేడు రామగుండం ఆశావాహులతో భేటీ కానున్న ఎర్రోజు శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో బిఆర్ఎస్ టికెట్ ఆశీస్తున్న ఆశావాహులతో సమావేశం కానున్నారు. గోదావరిఖని సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్‌లోబుధవారం ఉదయం సమావేశం కానున్న ఆశావాహుల కలయిక రాజకీయంగా ఈప్రాంతంలో కీలకంగా కానుంది. ప్రస్తుత ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ ఉండగా, ఆయనకు పోటీగా టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య ఆరుగురికి పెరగడంతో చందర్‌కు కాస్త ఇబ్బందికరంగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నియమించిన జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోజు శ్రీనివాస్ ఆశావాహులను సంప్రదించి, వారి వారి అభిప్రాయాలను సేకరించనున్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో ఆశావాహులతో ఇన్‌ఛార్జి సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన జూపాక శైలజ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మృతురాలి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యూత్ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్, ఎర్రోళ్ల రాములు,గుమ్మడి స్వామి, బొల్లంతయ్య, ఎం.రమేష్, భీమయ్యలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల మదీనా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కు రంజాన్ మాసం సందర్భంగా నిత్యవసర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ సదర్ హాఫీజోద్దిన్, నాయక్ సదర్ ఎం.రహీం, సెక్రటరీ ఖదీర్,క్యాషియర్ ఖదీర్,నౌఫిల్,అబ్దుల్ రహీం,నజీర్,సోహెల్,హాది,రఫీ పాల్గొన్నారు.

# రేపు గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో రేపు ఉదయం 9.30గంటలకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీలు విప్రో, హెచ్‌ఆర్ హెచ్ నెక్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, అపోలో ఫార్మసీ, టిఎస్‌వి ఇంజనీరింగ్ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో చదివే తృతీయ సంవత్సరం బిఎస్సీ, బికాం విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. వివరాలకు గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 8309594634, 9533166174కు సంప్రదించాలని సూచించారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రంజాన్ సందర్భంగా గోదావరిఖని గాంధీనగర్‌లోని మజీద్‌లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి మత ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంచుతాయని అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకుంటారని, హిందూ, ముస్లింలు పరస్పర ఒకరి మతల సంప్రదాయాలను మరొకరు గౌరవించుకుంటూ సోదరభావంతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంజపురి పులేందర్‌తోపాలు ముస్లిం సోదరులున్నారు.

# కెసిఆర్ మాటలు వట్టి భూటకం

- పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి చేసిందేమీ లేదు
- కాంగ్రెస్‌తోనే పేదలకు అందుబాటులో పాలన
- సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క - పెద్దపల్లిలో పీపుల్స్ మార్చ్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్రం బంగారు తెలంగాణ అయ్యిందంటూ కెసిఆర్ చెపుతున్న మాటలు వట్టి భూటకమని, కేవలం కెసిఆర్ ఫ్యామిలీ మాత్రమే బంగారుమయంగా మారిందని, కెసిఆర్ నమ్ముకున్న తెలంగాణ ప్రజల జీవితాల్లో బూడిదే మిగిలిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ 33వ రోజు మంగళవారం రాత్రి ధర్మపురి నియోజక వర్గం నుంచి పెద్దపల్లి జిల్లాలోని పాలితం, బొంపల్లి, పెద్దపల్లి మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్ర సభ్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో రైతులకు లక్ష రూపాయలు ఒకే దఫాలో రుణ మాఫీ చేస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ కేవలం 35వేల రూపాయలకు మించి మాఫీ చేయలేదని ఆయన సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. రైతుల సాగుకు ఎంతగానో ఉపయోగపడే డి83, డి86 కాలువకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి నీళ్లు ఇచ్చిన పాపన పోలేదని అన్నారు. 5లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించలేకపోతున్నారని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ పాలన వద్దని, ఇందిరమ్మ రాజ్యం కావాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. పెద్దపల్లి నియోజక వర్గంలో దాసరి మనోహర్ రెడ్డి చేసింది ఏమీ లేదని, కేవలం పెద్దపల్లి పేరుకే జిల్లాగా ఉందే తప్పా, ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ఆయన అన్నారు. కేవలం స్వార్థ పూరిత ప్రయోజనాల కోసమే తప్ప ప్రజల గురించి ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని యాత్ర ద్వారా ప్రజల నుంచి తన దృష్టికి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతులకు ఒకే దఫాలో 2లక్షల రుణ మాఫీ చేస్తామని, అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు అందుబాటులో ఉండే విధంగా పాలన అందుతుందని అన్నారు. వ జా జీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి ఈ ప్రాంతంలో ఎంత మంది పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పెద్దపల్లి ప్రాంతంలోని మట్టి, ఇసుక అక్రమంగా తరలిస్తూ అధికార పార్టీ చెందిన నాయకులు లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానా కొల్లగొడుతూ జేబులు నింపుకుంటున్నారని, అంతేగాకుండా పెద్దపల్లి మున్సిపల్ వ్యవహారాల విషయంలో కూడా సంబంధిత అధికారులను నివాసానికే పిలిపించుకొని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఫైల్స్‌పై సంతకాలు అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్న పరిస్థితి ఇక్కడ ఉందని అన్నారు. ఈ పీపుల్స్ మార్చ్‌లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ప్రజా యుద్ధ నౌక గద్దర్, నాయకులు ఈర్ల కొంరయ్య, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంట రాములు యాదవ్, అంతటి అన్నయ్య గౌడ్, వెంకటేశ్వర్ రావు, గోపగాని సారయ్య గౌడ్, రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లీం మైనార్టీలకు దుస్తులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం మైనార్టీలకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ చుటు ప్రక్కన గ్రామాల మజీద్, అధ్యక్షులు, కమిటి మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, తహశీల్దార్ బండి రాజేశ్వరి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మన సిఎం కేసీఆర్ ప్రతి రంజాన్ కు ముస్లీం సోదరులకు దుస్తుల పంపిణీ, ఇఫ్తార్ విందు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము, పాతకాల రమేష్, రావికంటి రాజ్ కుమార్, గాజుల భాస్కర్, ముస్లీం మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో క్లబ్ వేసవి శిక్షణ శిబిరం కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లో ప్రముఖ తైక్వాండో శిక్షణ సంస్థ తైక్వాండ క్లబ్ నిర్వాహకులు నావనంది రమేష్ నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలను పీఆర్సీయం కళాశాల, రైజింగ్ స్కూల్ కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, కుదేల రాజేంద్రప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి యొక్క శారీరక, మానసిక ఆరోగ్యం దృఢత్వంతో పాటూ ఆత్మరక్షణ కోసం తైక్వాండో విద్యను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లుటపునర్సయ్య, కల్లెడ విజయ్, కొక్కుల రాజేష్, మీర్జా అలీ, సాజిద్‌అలీ, ముబీబుర్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పూలే-అంబేద్కర్‌నగరంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ చేపడుతున్న నిరసన 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ మాట్లాడుతూ వేలాది మంది ఇళ్లు లేని వారు ఉన్నారని, వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదన్నారు. ఇళ్ల స్థలాలకై పోరాటం చేస్తున్న సీపీఐ నాయకులకు సీపీఐయా జిల్లా కన్వీనర్ సులోచన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి రమేష్, హేమలత, ఉమా, నాగరాణి, రియానబేగం, రజియాసుల్తానా, మమత తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- ప్రారంభించనున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, ప్రభాతవార్త:

మండలంలోని పుట్నూర్, జయ్యారం, గుడిపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం ప్రారంభించనున్నారు. మండలంలో ఇప్పటికే వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ధాన్యాన్ని ఇప్పటికే రైతులు కల్లాలకు చేర్చారు. మరికొంత మంది రైతులు కోతల ముగింపు పనుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఎప్పటి లాగానే మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న రామకృష్ణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పశువైద్య కళాశాలలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్. రామకృష్ణకు వ్యవసాయ రంగంలో అగ్రనమి విభాగంలో అత్యున్నత డిగ్రీ అయిన పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. మార్చి 15న ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రనమి విభాగంకు చెందిన ప్రొఫెసర్ ఏ.మాధవి లత ఆధ్వర్యంలో అగ్రానమిక్ బయోఫర్టిఫికేషన్ ఆఫ్ ఫాడార్ మేజ్ ఆప్షన్ ఫర్ అనిమల్ ప్రొడక్టివిటీ అనే అంశంపై పరిశోధన చేశారు. విభాగ అధిపతి ప్రొఫెసర్ వై.యాకాద్రి, మైసూర్‌కు చెందిన ప్రొఫెసర్ శేకరబీజ్ ఎక్స్టర్నల్ ఎగ్జామినేర్‌గా వ్యవహరించారు. తన పరిశోధనలలో భాగంగా మొత్తం పేపర్లు ప్రచురించారు. పట్టా పొందిన రామకృష్ణను కళాశాల అసోసియేషన్ డీన్ టి.మాధవరావు, ప్రొఫెసర్లు యూనివర్సిటీ హెడ్ డాక్టర్ ఎం.వేంకటేశ్వర్లు, కృష్ణప్రసాద్,లు అభినందించారు. ఎండపల్లి మండలంలోని మారేడ్‌పల్లి గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి వ్యవసాయ శాస్త్రంలో అత్యున్నత పురస్కారమైన డాక్టరేట్ సాధించడం ఎంతో గర్వకారణమని స్థానికులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. రామకృష్ణ గత పది సంవత్సరాల నుండి కోరుట్ల పశువైద్య కళాశాలలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు.

## నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో 2023-24సంవత్సరానికి గానూ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికైంది. కాగా నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు గంగుల సత్యార్థప్రకాష్, గంగుల రాంగోపాల్, తోకల రమేష్‌లు అధ్యక్షుడు బద్ది నర్సయ్య, కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు కొంపల్లి సురేష్, కోశాధికారి చిలివేరి రాజశేఖర్‌లతో పాటూ కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న పోలీసు క్రీడలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పోలీసు సిబ్బందికి మానసిక ప్రశాంతత కోసం నిర్వహిస్తున్న రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023 మీట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన పోలీసు క్రీడాకారులు క్రీడల్లో పోటీ పడుతున్నారు. రెండు రోజుల జరిగిన వాలీ బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు రామగుండం సిపి రెమా రాజేశ్వరీ మంగళవారం సాయంత్రం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఉన్నారు. నేడు ఇంతా అతిథుల సమక్షంలో కొన్ని క్రీడల ఫైనల్స్ జరుగుతాయని, ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐకెపి వీఓఏల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో విఓఏలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరహార దీక్షలు మంగళవారం రెండవ రోజు కొనసాగాయి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ విఓఏల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఐకెపి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదే విధంగా కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, రూ. 10 లక్షల వరకు సాధారణ భీమా, ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి నెలా వేతనాలు వీఓఎల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అర్హులైన విఓఏలను సీసీలుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, వివోఏల సంఘం మండల అధ్యక్షురాలు రంగినేని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి గంట మంజుల, కోశాధికారి పానుగంటి పద్మ, ఉపాధ్యక్షుడు ఐతగోని గోపాల్, బుసిరెడ్డి, యాస మానస, యాదిరెడ్డి, సరిత, సుమలత, భాగ్యలక్ష్మి, శోభ, సిరియాల తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

## రంజాన్ గిఫ్ట్ సర్కారు కానుక

## బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు యంఎ ఆరీఫ్

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ సర్కార్ ఏటా మైనార్టీలకు అందించే కానుకే రంజాన్ గిఫ్ట్ అని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు యంఎ అరీఫ్, కౌన్సిలర్ పద్మసింగరావు పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలోని జామ్ జామ్ మజీద్,జామాబాగ్ మజీద్‌లో ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ పంపిణీ చేసిన అనంతరం పట్టణ విద్యార్థి విభాగం



అధ్యక్షుడు ఆరీఫ్ మాట్లాడుతూ ఏటా రంజాన్ గిఫ్ట్ అందించడం ఆనందంగా ఉందని, కెసిఆర్ సర్కార్ అన్ని మతాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.రంజాన్ పండుగను ప్రతి కుటుంబము ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీన్ భాయ్,ఆర్ఐ కాశీం, రిజ్వాన్,బాబా,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జగిత్యాల ఎమ్మెల్యేను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



మాజీ జెడ్పి చైర్మన్,మాజీ మంత్రి,కరీంనగర్ మాజీ ఎంపి జువ్వాడి చొక్కారావు పెద్ద కూతురు,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సతీమణి రాధిక తల్లి చెన్నాడి విజయ సోమవారం అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆమె అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

<u>బుగ్గారం,ప్రభాతవార్త :</u>



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో బుగ్గారం,మద్దునూర్,సిరికొండ గ్రామాలలో మంగళవారం రోజున వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,బుగ్గారం మండలం ఎంపిపి భాదినేని రాజమణి,జెడ్పిటిసి బాదినేని రాజేంధర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాల్‌కు రూ.2060/-,సాధారణ రకంకు రూ.2040/- పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్,వైస్ ఎంపిపి జోగినపెల్లి సుచేందర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాంద్ర సత్యనారాయణరావు,సర్పంచ్‌లు మూల సుమలత, చెన్నమల్ల దివ్య,బత్తుల తిరుపతి,ఎంపిటిసి గాలిపెల్లి మహేష్,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహమాన్,సంఘ డైరెక్టర్‌లు పేరుమండ్ల ఎల్లాగౌడ్,నూర లక్ష్మి,దాసరి లచ్చయ్య,దేవి పోచయ్య,నోముల చుక్కారెడ్డి, కొండపల్లి సుధాకర్‌రావు,రూపు రమేష్,గడ్డం భాస్కర్‌రెడ్డి,బుగ్గారం మండల డిప్యూటీ తహశీల్దార్ పరుకుషం శ్రీకాంత్,ఎఇవోలు,పిఎసిఎస్,సిఇవో అయ్యోరి రాజేష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జిల్లా అధ్యక్షునిగా సద్గురు

<u>కోరుట్ల టౌన్, ప్రభాతవార్త</u>



తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన లక్కాకుల సద్గును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మండ్లు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన సద్గురు మాట్లాడుతూ సంఘ సమస్యల పరిష్కరానికి, పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు హన్మండ్లు, ఉపాధ్యక్షుడు కనపర్తి సత్యనారాయణ, కార్యదర్శి పూర్ణాచారి, బ్రహ్మంచారిలు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మెన విజయ్, లక్ష్మీనారాయణ, రాజలింతో పాటూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన జంగ హన్మంతు చిన్న కూతురు జంగ మనీషా(21)



కొద్దిరోజుల క్రితం గుండె సంబంధిత వ్యాధితో వరంగల్ ఎమ్‌జిఎమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించింది.కాగా వారికి ఆర్థికపరంగా అండగా ఉండాలని రాఘవపట్నం గ్రామ పెద్దలు,నాయకులు,గ్రామ ప్రజలు సహృదయంతో స్పందించి చందాల రూపకంగా రూ.33వేలు జమచేసి జంగ మనీషా తల్లి జంగ రాజేశ్వరికి బుధవారం అందించారు.ఆర్థికపరంగా అండగా నిలిచిన పెద్దలందరికీ మనీషా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్యాక్స్ డైరెక్టర్ కొలగాని జలేంధర్,ముదిరాజ్ సంఘం ఉపాధ్యాక్షులు ఇండ్ల లచ్చయ్య,ప్రధాన కార్యదర్శి కాళ్ల రమేష్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముదిరాజ్ సంఘం గ్రామ డైరెక్టర్ శ్రీపతుల గంగారాం,ముదిరాజ్ సంఘం మాజీ ఉపాధ్యాక్షులు సిరవేణి రవి,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ముదిరాజ్ సంఘం మండల యూత్ అధ్యక్షులు కాసాని గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా శ్రీనివాస్

<u>కథలాపూర్, ప్రభాతవార్త</u>



కథలాపూర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా శంభోజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంబీర్‌పూర్‌కు చెందిన వగ్యారపు మనోహర్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హనుమాన్లచారి నియామకపత్రం అందజేశారు. ఇట్టి నియామకపత్రాన్ని మంగళవారం అందజేసి, సంఘ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హన్మండ్లు కార్యదర్శి నాగభూషణం, నాయకులు బెజ్జంకి లక్ష్మణ్, కనపర్తి సత్యనారాయణ, పొలాస శేఖర్, మండలోజి శ్రీనివాస్, కనపర్తి రవి, నాంపెల్లి లింబాద్రి పాల్గొన్నారు.

## సహ చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యునిగా శ్రీనివాస్

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>




సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యునిగా జగిత్యాల పట్టణానికి చెందిన బొందుకూరి శ్రీనివాసచారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రవీంధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గంజ్ స్ట్రీట్‌లో గల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసచారిని నియమించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పిల్లి బాల కృష్ణ,పట్టణ అధ్యక్షుడు ఎన్నమనేని శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది దురుసు ప్రవర్తన

### - జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>




పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది దురుసుగా ప్రవరిస్తున్నారని పలువురు పేషెంట్లు ఆరోపిస్తున్నారు. అనారోగ్యంతో వెళ్లిన పెషెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన మేర్గు రాజశేఖర్‌కు ఈ నెల 14 న కుక్క కాటు వేయడంతో ఆయన ఈనెల 15 శనివారం రోజున హస్పిటల్‌కు వెళ్లారు. సదరు సిబ్బంది ఒపి రాసి ఇంజక్షన్ వెయించుకమ్మని సూచించినట్లు తెలిపారు. కాని వారు ఇచ్చిన ఒపి చీటిపై కనీసం పెషెంటు పేరు, వయస్సు, ఒపి నెంబరు, తేది డిసిస్ లాంటివి ఏమి రాయకుండానే కుక్క కాటుకు సంబందించి ఏయే రోజుల్లో సూది మందు తీసుకోవాలో, తేదిలను వేసి ఇచ్చారు. ఈ నెల 18న ఇంజక్షన్ తీసుకోవల్సి ఉండడంతో ఉదయం 10.30 గంటలకు ఆసుపత్రికి చేరుకోగా, ఒపి డ్యూటిలో ఉన్న సిబ్బంది తనపై దురుసుగా ప్రవర్తించి ఏయి ఏమి కావాలి, ఎందుకు వచ్చినవు అంటూ దురుసుగా



మాట్లాడుతూ అవమానపరిచినట్లు తెలిపారు. కుక్కకాటుకు వాడే వ్యాక్సిన్ సిరంజి వాడకుండా, 5 సిసి సిరంజితో ఇంజక్షన్ వేయడానికి రావడంతో దీనితో వేస్తే నొప్పి వస్తుందని పెషెంట్ అడిగితే, వ్యాక్సిన్‌కు వాడే సిరంజిలు లేవు అని, దీనితోనే వేస్తాను అని దురుసుగా సమాదానం ఇచ్చినట్లు తెలిపారు. అధికారులకు ఫిర్యాదులు చేస్తానని తెలుపగా నువ్వు జిల్లా వైద్యాధికారికి చెప్పుకో, కలెక్టర్‌కు చెప్పుకో నాకు ఏమి భయం లేదు అంటూ మరి దురుసుగా ప్రవర్తించందని తెలిపారు. మేర్గు రాజశేఖర్ జిల్లా కేంద్రానికి జిల్లా వైద్యాధికారి లలితాదేవిని సంప్రదించగా తగు చర్యలు తీసుకుంటానని ఒపి చీటిని ఫోటో తీసుకుని చర్యలు తీసుకుంటానని పంపించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో కనీసం స్పిరిట్ కూడా పెట్టకుండా పెషెంట్లను నిల్చోబెట్టి వ్యాక్సిన్‌లను వేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త.</u>

బిజెపి సుల్తానాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని శాస్త్రి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో బూత్ స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపాలిటీ పట్టణంలోని 15 వార్డులలో 17 బూత్‌లు, 6 శక్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి బూత్‌ల ఒక బూత్ అధ్యక్షుడు, 31 మంది బిజెపి కార్యకర్తలతో బూత్ కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి పని చేసి బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాగరాజు, తిరుపతి, రాహుల్, పవన్, సతీష్, శ్రీకాంత్, శేఖర్, కార్యకర్తలున్నారు.

మెటుపల్లి వార్త

# రంజాన్ కిట్ల పంపిణి

**కోరుట్ల రూరల్, (ప్రభాతవార్త):**



మండలంలోని కల్లూర్ గ్రామ ముస్లిం సోదరులకు సర్పంచ్ వనతడుపుల అంజయ్య రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసంమైన రంజాన్‌కానుక కిట్లను తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంకె రాకేష్, ఎంపీటీసీ చిట్నేని లతరమేష్, వార్డుసభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనంపై చక్కర్లు కొట్టిన లగిశెట్టి శ్రీనివాస్

**ముస్తాబాద్, (ప్రభాతవార్త) :**



శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు లగిశెట్టి శ్రీనివాస్ పట్టణ కేంద్రంలో హోప్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనంపై షోరూం ప్రొపైటర్ వరి వెంకటేశ్‌తో కలిసి చక్కర్లు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణతో పాటు దేశంలో ఇంధన వాడకం తగ్గించుటకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించడానికి వీలు పడుతున్నందున ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనడానికి ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు.

# మొక్కలకు నీటి సరఫరా సక్రమంగా చేయాలి

**-ఆర్డీఒ వినోద్‌కుమార్**

**మెట్‌పల్లి రూరల్ - (ప్రభాతవార్త) :**



వేసవి ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా హరితహారం మొక్కలు, నర్సరీలలో మొక్కలకు నీటి సరఫరా సక్రమంగా చేయాలని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని విట్టంపేట్, రంగారావుపేట్ గ్రామాలలో మంగళవారం వైకుంఠదామంలోని సౌకర్యాలు, నర్సరీలు, కంపోస్ట్ షెడ్ నిర్వహణలను తనిఖీ చేసియున్నారు. అలాగే విట్టంపేట్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎపిఒ తిరుపతి రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**మల్లాపూర్ - (ప్రభాతవార్త) :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకుని కంటి పరీక్షలు జరిపించుకుని తగు మందులను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , ఎంపిడిఒ, మండల వైద్యాధికారి వాహిని, ప్రాథమిక హెల్త్ సెంటర్ సిబ్బంది, ఎంపిటిసి, ఉపసర్పంచ్, సెక్రటరి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడద్దు

**- ఎస్ఎఫ్ఐ నాయకులు**

**ముస్తాబాద్, (ప్రభాతవార్త) :**




మండల కేంద్రం లోని శ్రీవాణి పబ్లిక్ స్కూల్ పేరుతో నూత నంగా ఏర్పాటు చేయ బోతున్న స్కూల్‌లో అడ్మిషన్ చేయించాలని కోరుతూ ఆ స్కూల్‌కు సంబంధించిన సిబ్బంది క్యాన్వసింగ్ చేయడంపై ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర రాకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పాఠశాల నిర్వహించుటకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో అనుమతులు రాకుండానే పాఠశాల ప్రారంభం అవుతుందని ఏ విధంగా ప్రచారం నిర్వహిస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి స్కూల్‌లో అడ్మిషన్ చేయించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తా ఉంటే విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అన్నారు. తక్షణమే అట్టి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ఇంచార్జి ఎంఈవో ఉన్నందున ప్రైవేట్ స్కూల్ వ్యవస్థపైన పర్యవేక్షణ కరువైందని, ప్రైవేటు స్కూళ్ళ నిర్వహణపై డిఈవో ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి**

**మెట్‌పల్లి రూరల్ - (ప్రభాతవార్త) :**



ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఇరవై రోజుల క్రితం మక్కలు క్వింటాళ్ళు రూ.2100-2200లు ధర వచ్చిందని కానీ గత రోజుల నుండి ధర దాదాపుగా రూ.1820-1850గా ధర వస్తుందని దీంతో రైతులు చాలా నష్టపోతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం మద్దతు ధర రూ.1962లు చెల్లించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఇప్పటికే రైతులు వరి వేసి అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయి ఆందోళన చెందుతున్నారన్నారు. మొక్కజొన్న పంట వచ్చిన ధరలేక రైతులు దిగాలుగా ఉన్నారన్నారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా బక్కూరి రమేష్

**మెట్‌పల్లి టౌన్ - (ప్రభాతవార్త) :**

కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంకు సంబంధించిన కేసులను వాదించుటకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది బక్కూరి రమేష్‌ను నియమించినట్లు మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# నేడు ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధజల కేంద్రం ప్రారంభం

**చందుర్తి, (ప్రభాతవార్త) :**




చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కరీం నగర్ ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శుద్ధజల కేంద్రాన్ని ప్రతిమ ఫౌండే షన్ అధినేత చెన్నమ నేని వికాస్‌రావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించడం జరుగుతుందని ప్రతిమ ఫౌండేషన్ వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం శుద్ధజల కేంద్రాన్ని అందించడం కోసం వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# రోడ్ల వెడల్పుకు కార్యాచరణ సిద్ధం


**వేములవాడ, (ప్రభాతవార్త) :**



వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్ల వెడల్పుకు కార్యాచరణ రూపకల్పన పనులు సిద్ధమయ్యాయని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో సంబంధితశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 రోజుల్లో రోడ్ల వెడల్పుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మొదటి దఫాలో 1200 మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు లబ్ధిదారుల ఎంపిక కసరత్తు ప్రారంభమైందని పేర్కొన్నారు. 1200 మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రోడ్ల వెడల్పు, నూతన బస్టాండ్ సంబంధించి నివేదికలు పూర్తయ్యాయని చెప్పారు. అతి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ఆర్డీవో పవన్ కుమార్, జిల్లా హౌసింగ్ ఇంచార్జి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సిరిసిల్ల టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, ఎమ్మార్వో రాజిరెడ్డి, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఈఈ శాంతయ్య, వాడా ఎస్టేట్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్‌వాడీ వార్షికోత్సవ దినోత్సవం

**మెట్‌పల్లి టౌన్ - (ప్రభాతవార్త) :**



పట్టణంలోని ఆరపేటలోని అంగన్‌వాడీ కేంద్రాలు 3,2లో వార్షికోత్సవ దినోత్సవ వేడుకలను మంగళవారం మెట్‌పల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక యొక్క ప్రాముఖ్యత, పిల్లల మేధోవికాసంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో ఆట, పాట, కథ, సృజనాత్మకత, సాంస్కృతిక, శారీరక అభివృద్ధి, భాష నేర్చుకునే పద్ధతులు, బడికి సంసిద్ధత వివిధ అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. గత సంవత్సరం అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన ప్రీ స్కూల్ పిల్లల కార్యక్రమాలను పిల్లల చేత చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంక గంగాధర్, సూపర్‌వైజర్ హైమదీబేగం, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, ఆయాలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట, వేములవాడ మండలాలను సస్యశ్యామలం చేయనున్న మల్కపేట రిజర్వాయర్

- 504 కోట్ల మల్కపేట పనులు, 163 కోట్ల నిమ్మపల్లి స్థిరీకరణ !
- ఎగ్లాసుపూర్, శివంగలపల్లి, మర్రిమడ్ల లిఫ్ట్ పనుల పురోగతి !
- అతి త్వరలో సీఎంతో ప్రారంభానికి సన్నాహాలు..
- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు

వేములవాడ, ప్రభాతవార్త :

మల్కపేట రిజర్వాయర్‌తో కోనరావుపేట, వేములవాడ మండలాలు సస్యశ్యామలం కానున్నాయని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం ప్యాకేజీ 9 మల్కపేట రిజర్వాయర్ వద్ద వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి వేములవాడ మండలం చంద్రగిరి, జయవరం, లింగంపల్లి, మారుపాక, తిప్పాపురంలలో 5,601 ఎకరాలు, కోనరావుపేట మండలం ధర్మారం, కనగర్తి, కొలనూరు, పల్లిమక్త, మల్కపేట, మర్తనపేట, నాగారం, నిజామాబాద్, రామన్నపేట, సుద్దాలలో 25,694 ఎకరాలకు కొత్త ఆయకట్టు మరియు స్థిరీకరణ పనుల పురోగతిపై నేడు శాసన



సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఇంజనీర్ ఇన్ ఛీఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, కరీంనగర్ డైరీ ఛైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు, ప్యాకేజీ 9 ఈఈ శ్రీనివాస్‌రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే 40 రోజుల్లో పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

# సిపిఆర్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బందికి కరీంనగర్ పట్టణంలోని మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం సిపిఆర్‌ఐ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ అక్షయ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ఎలా నిర్వహించాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ అక్షయరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సడెన్ హార్ట్ ఎటాక్‌లు రావడం ద్వారా ఎంతోమంది చనిపోతున్నారని అలాంటి వారిని రక్షించేందుకు సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన ఉంటే ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. కరోనా తర్వాత చిన్న వయస్సు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏదీ లేదని, మన చుట్టుపక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూ వాహనం వచ్చే పది నిమిషాల వరకు సిపిఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్ని కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు, వైద్యురాలు దీప్తి, ఆసుపత్రి సిబ్బంది, మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ విభాగం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మా స్థలం మాకు ఇప్పించాలి

**- తహసీల్దార్‌కు ఎస్సీ కాలనీ వాసుల వినతి**

గంభీరావుపేట, ప్రభాతవార్త :



మా స్థలం మాకు ఇప్పించాలని కోరుతూ గంభీరావుపేట మండలం నాగంపేట ఎస్సీ కాలనీ వాసులు మంగళవారం తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక మూడెకరాల 20 గుంటల భూమి సర్వే నిర్వహించి తమకు కేటాయించాలని కోరారు. ఇట్టి విషయమై సర్వేయర్ సైతం విన్నవించినట్లు తహసీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెరుగు నాగభూషణంతో పాటు ఎస్సీ కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని బాలమల్లు పల్లె గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగుతో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి లతా తిరుపతిరెడ్డి, ఫ్యాక్స్ ఛైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా రాంరెడ్డిపల్లె రోడ్డులో గల సోలార్ ప్లాంట్ వద్ద డంపు చేసి అక్కడి నుండి మినీ టిప్పర్ ద్వారా సిద్దిపేటకు ఇసుకను తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి ముస్తాబాద్ పోలీసులతో కలిసి తెల్లవారుజామున రెండు గంటల సమయంలో రాంరెడ్డిపల్లె గ్రామ శివారులో గల సోలార్ ప్లాంట్ వద్ద ఇసుకను లోడ్ చేసి సిద్దిపేటకు తరలించుకటు సిద్దంగా ఉన్న మినీ టిప్పర్, ట్రాక్టర్, ఇసుక లోడ్ చేయడానికి వాడిన ట్రాక్టర్ డోజర్‌ను స్వాధీన పరుచుకుని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మారుతి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న భూక్య గురుభాయి, కోదాటి రజనీకాంత్, ఆలకుంట నవీన్, మూడపల్లి రాజు అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని, ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ మారుతి వెంట టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, విజయ్, సారథితో పాటు ముస్తాబాద్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కారు, లారీ ఢీ...

**- తప్పిన ప్రమాదం**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి గ్రామ శివారులో కారు లారీ ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బద్దెనపల్లి నుండి సిరిసిల్లకు వెళ్తున్న లారీని కారు అతివేగంగా ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు కుడిభాగం దెబ్బతిన్నది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇంటి ఇంటికి అందజేసిన ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో కాసారపు అరుణ ఐలయ్య కుమార్తె జ్యోతి వివాహం అయినందున వారికి అలాగే పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో పిట్టల పద్మ కు తల 100116 రూపాయల చెక్కును ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి సూచన మేరకు ఇంటి ఇంటికి వెళ్ళి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. అదే విధంగా మంగళవారం హరిపురం, పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలుపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, మండల నాయకులు ఆకుల మహేందర్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చిన్నస్వామి, పోతుగంటి రాజు, పోశెట్టి, మధు, రవి కుమార్, మహేందర్ రెడ్డి, రవి, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య పరిశుభ్రత పట్ల అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆచార్యఫౌండేషన్ ద్వారా నిర్వహించిన శానిటరీ నాపికిన్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని ఆరోగ్య పరిశుభ్రత పట్ల చైతన్యం కలిగించే సామాజిక కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామీణ బాలికలకు ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్న ఆచార్య ఫౌండేషన్ కృషి అభినందనీయమని అన్నారు. పాఠశాల అభివృద్ధి ఛైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... బాలికలు నేడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రదానంగా ఆరోగ్యం పట్ల జాగ్రత వహించి, మానసిక ప్రశాంతకు ఒత్తిడి లేకుండా జీవన విధానం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని శారద మాట్లాడుతూ.... బాలికలు శారీరకంగా ఆరోగ్యంతో ఉండటానికి ప్రతినిత్యం వ్యాయామం సాధన చేస్తూ మానసికంగా యోగ, ధ్యాన్యం చేయాలని కోరారు. ఆచార్య ఫౌండేషన్ సంస్థ చేపడుతున్న ఆరోగ్య సామాజిక అవగాహన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత వలన పలు వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జవ్వాజీ రాజేష్, కొమిరిశెట్టి రమేష్, ఖాజ అలీముద్దీన్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలి

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**ధర్మపురి, ప్రభాతవార్త :** మహిళలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గానికి చెందిన మహిళా సంఘాలకు రూ.6.90 కోట్లు వడ్డీలేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులు పంపిణీ చేసిన అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల అవసరాలను గమనిస్తూ వారి సంక్షేమం కోసం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అవి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు వ్యక్తిగతంగా, గ్రూపుల వారీగా పలు వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహం ఇస్తుందని అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తున్నారని రుణాలు తిరిగి సకాలంలో చెల్లించడం చాలా అభినందనీయమైనదని పేర్కొన్నారు. గతంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకే రుణాలు తీసుకునే అవకాశం ఉండేదని ప్రస్తుతం రూ.10 లక్షల నుండి 20 లక్షల వరకు రుణాలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగించుకున్నప్పుడే మహిళా సంఘాలకు సార్థకత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు మగవారికి ధీటుగా ఆర్థికపరంగా వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు దూసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడినప్పుడే సరైన గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మకరంద్, డిఆర్‌డిఏ పిడి లక్ష్మీనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జిల్లా సంక్షేమశాఖ అధికారి నరేష్, ధర్మపురి, బుగ్గారం ఎంపిపిలు చిట్టిబాబు, బాదినేని రాజమణి, బుగ్గారం జడ్పీటిసి సభ్యులు బాదినేని రాజేందర్, మెప్మా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, అధికారులు, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి





**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించి జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో మత సామరస్యానికి ప్రతీకగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్‌సి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని మతాలను గౌరవిస్తూ వారి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్‌పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి పావని వెంకటేష్, తహసీల్దార్ మాధవి, నయాబ్ తహసీల్దార్ వరలక్ష్మీ, కోఆప్షన్ లాల్ మహమ్మద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపేటలో యూత్ ఫర్ యాంటి కరప్షన్ బృందం పర్యటన



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని నాగులపేట గ్రామంలో యూత్ ఫర్ యాంటి కరప్షన్ బృందం మంగళవారం పర్యంటించారు. ఈసంధర్భంగా సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నీతి నిజాయితిగా పని చేస్తున్న ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచులను ఎంపిక చేసి వారిని సత్కరిస్తున్నామన్నారు. హైదరబాద్ నుండి వచ్చి గ్రామంలో జరుగుతన్న అభివృద్ధి పనులను చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను గ్రామంలో మా బృందంతో పర్యటించమన్నారు. 2022 సంవత్సరంలో ఉత్తమ సర్పంచుగా నాగులపేట గ్రామ సర్పంచ్ కెతిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సత్కరించామన్నారు. గ్రామంలో చేపడుతన్న కార్యక్రమాలపై డ్యాక్యూమెంటరి తీసి దేశానికి పరిచయం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఉత్తమ గ్రామాలుగా మార్చలనే ఉద్యేశ్యంతో ఈ కార్యమ్రాని చేపడుతున్నామన్నారు. యూత్ ఫర్ యాంటి కరప్షన్ బృందానికి గ్రామంలో పర్యటింస్తూ అభివృద్ధి పనులను దాతలచేత నిర్మాంచిన నిర్మిణాలను సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కారోబార్ లక్ష్మినారాయణ బృందానికి వివరించారు. ఈకార్యక్రమంలో యూత్ ఫర్ యాంటి కరప్షన్ సలహదారులు దన్నపనేని అశోక్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు మారియా అంతోని, జి.హరిప్రకాష్, గ్రామ యవకులు, ప్రముకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నేడు పిఎసిఎస్ వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను నేడు ప్రారంభించనున్నట్లు సింగల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలో, కాసర్ల గడ్డ, అడవీ శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నేడు జరిగే ప్రారంభోత్సవాన్ని నిర్వహించన్నుట్లు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరై ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఐకెపి (సెర్ప్) ఆధ్వర్యంలో మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జడ్పి చైర్మన్ ప్రారంభించనున్నట్లు ఎపిఎం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు బ్రహారథం పడుతున్న ప్రజలు

- తెలంగాణ సిఎల్‌పి నేత బట్టికి జై కొడుతున్న ఉత్తర తెలంగాణ
- మూడవ రోజు పెద్దపల్లి జిల్లాలో విజయవంతం అయిన పాదయాత్ర
- ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు తపన పడుతున్నారు - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందుకోసం ప్రజలు సహకరించాలని కోరుతూ రాష్ట్ర సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర నేటికి 33వ రోజులకు చేరంది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో కూడా యాత్ర మూడవ రోజు విజయవంతం అయ్యింది. బట్టి విక్రమార్క బృందానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మూడవ రోజు ధర్మపురి నియోజక వర్గంలోని దొంగతుర్తి తదితర ప్రాంతాలలో సభలు, సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపుగా 4వేల కిలోమీటర్ల వరకు చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు కొనసాగింపుగా ఎఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ధర్మపురి నియోజక వర్గంలోని రచ్చపల్లి గ్రామంలో ప్రవేశించగా, ధర్మపురి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలతో ఘన స్వాగతం పలికారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా మల్లు బట్టి విక్రమార్క, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రచ్చపల్లి గ్రామం నుంచి దొంగతుర్తి గ్రామం వరకు దారి గుండా పాదయాత్రను కొనసాగిస్తూ ప్రతీ ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ, ఆ తరువాత దొంగతుర్తి అడ్డ రోడ్డులో జరిగిన కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్ర సందేశాన్ని వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు బతక లేని పరిస్థితుల్లో ఉన్నారని, ఓర్వలేక గతంలో రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసును వెలుగులోకి తీసుకు వచ్చి హైకోర్టుకు వెళ్లే అవకాశం, సమయం ఉన్నా కూడా వెం వెంటనే లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అనేది ఒక రాజ్యాంగ ఉల్లంఘన చర్య అని అన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి గాంధీ కుటుంబపై భాజాపా ప్రభుత్వం కక్షగట్టి రాహుల్ గాంధీని అధికారిక బంగ్లా నుంచి ఖాళీ చేయించడం అనేది చరిత్రలో ఒక దుశ్చర్యగా వర్ణిస్తూ అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటన చేసి ప్రజాగ్రహానికి గురై నిర్ణయాన్ని మార్చుకుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ ఉల్లంఘటన చర్యలను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేస్తామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ ఏకకాలంలో చేస్తామని, భూమి ఉన్న రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి 15వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తామని, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12వేల పెట్టుబడి సహాయం అందిస్తామని, అన్ని పంటలకు మెరుగైన మద్ధతు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ధరణి పోర్టల్‌ను రద్దు చేసి, సరికొత్త రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా నిర్దష్ట సమయంలో ప్రాజెక్టలను అసంపూర్ణ ప్రాజెక్టలను పూర్తి చేయడంతోపాటు పోడు భూముల రైతులకు లబ్ధిదారులకు, అసైన్డ్ భూముల లబ్ధిదారులకు క్రయ విక్రమాలతో సహా అన్ని యాజమాన్య హక్కులతోపాటు మరెన్నో రైతు కర్షక నిర్ణయాలను, విధానపరంగా క్షేత్ర స్థాయిలో అమలు చేస్తామని, ప్రజలందరికీ హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో వారితోపాటు ధర్మపురి జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ వద్ద నిరంతరం

# అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఈవిఎం గోడౌన్ వద్ద గార్డ్స్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ వద్దనున్న ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ భద్రపరచు గోడౌన్‌ను రెవెన్యూ శాఖ ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాట్ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీస్తూ ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఎలక్షన్ తహసీన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి బండ రమణారెడ్డి, సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిట్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు అగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల చీకటి పాలనకు చరమగీతం పాడాలి

- మంథని అభివృద్ధికోసం బిజెపికి అవకాశం ఇవ్వండి
- బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో అధికారాన్ని పంచుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఆస్థులు పెంచుకుంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చీకటి పాలనకు మంథని ప్రజలు చరమగీతం పాడాలని ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి బిజెపి పార్టీకి ఒక సారి అవకాశం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆప్ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ బూడిద తిరుపతితో పాటు పలువురు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, సునిల్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలమైన స్థితిలో ఉందని ముందు ముందు మరింత బలపడుతుందని కాం గ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపిలో చేరటానికి అనేక మంది నాయకులు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. మంథని ప్రాంతం నుండి సహజ వనరులను దోచుకుపోతున్నను నాయకులు జేబులు నింపుకుంటున్నారని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోవటం లేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపైన ఒకరు విమర్శలు చేసుకోవటానికే సమయం సరిపోతుందని అభివృద్ధిపైన దృష్టి సారించటం లేదన్నారు. మంథని ప్రాంతంలోని యువతకు ఏలాంటి ఉపాధిమార్గాలు చూపకపోవటంతో యువత బంగారు భవిష్యత్తును పాలకులు నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధి కోసం తాను గత 12 సంవత్సరాలుగా కృషిచేస్తున్నానని ఆమెరికాల ఉన్నత ఉదో్యగాన్ని వదులుకొని మంథని ప్రాంత అభివృద్ధి కోసం వచ్చి ఇక్కడ ఉంటున్నానని ఆయన అన్నారు. మంథని ప్రాంత ప్రజలు ఒకసారి తనకు అవకాశం కల్పించాలని తీను నిస్వార్ధంగా అభివృద్ధి కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మంథని నియోజకవర్గంలో రోజురోజుకు బలపడుతుందని ఇతర పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున బిజెపిలో చేరటం సంతోషకరమన్నారు. మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చెందకుండా గత పాలకులు చేశారని అభివృద్ధి చెందితే ప్రశ్నిస్తారని వారు భావించారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగుర వేయటమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తల పనిచేయాలన్నారు. దీనికోసం బిజెపి శ్రేణులు ప్రణాళిక బద ్ధంగా కృషిచేయాలన్నారు. బిఎస్‌పి నియోజకవర్గం ఇంఛార్జీ చిలువేరి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల ఇంఛార్జీ వీరబోయిన రాజేందర్, తోట మదూకర్, సీనియర్ నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, ములుమూరి శ్రీనివాస్, బూడిద రాజు, బోయిని నారాయణ, కోరబోయిన మల్లికార్జున్, చిదురాల మధూకర్, ఎడ్ల సాగర్, సూర్య, బూపెల్లి శంకర్, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపు, గ్యాస్ గోదాంలో అవగాహన కల్పించిన ఫైర్ సిబ్బంది



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని రామన్నపల్లి పెట్రోల్ పంపు అలాగే కొత్తపల్లిలో గల భారత్ గ్యాస్ గోదాంలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అక్కడ పనిచేసే కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లీడింగ్ ఫైర్ మెన్ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పెట్రోల్ పంపు వద్ద ప్రయాణికులు పెట్రోల్ పోసుకునేటప్పుడు సిగరేట్, బిడీ లాంటివి తాగకూడదని, ముఖ్యంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ పెట్రోల్, డిజీల్ పోయించుకోవడం ప్రమాదకరమని వారు సూచించారు. ఒకవేళ ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో అక్కడ ఉన్న సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం భారత్ గ్యాస్ గోదాంలో ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు లేదా ఏదైనా షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదాలు ఏర్పడితే ఏ విధంగా స్పందించాలో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఈ. రవీందర్, ఎండి. తాబ్రీజ్, ఎం. శ్రీనివాస్, ఎస్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం, ఎమ్మెల్యే వైఫల్యంతో నిలిచిపోయిన మోత్కురావుపేట రోడ్డు పనులు

- రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ బైక్ ర్యాలీ
- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్


**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రభుత్వ నిర్లక్ష్యం, ఎమ్మెల్యే వైఫల్యంతో నిలిచిపోయిన మోత్కురావుపేట రోడ్డు పనులు నిలిచిపోయాయని డిసిసి అధ్యక్షులు, వేములవాడ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ ఆరోపించారు. చందుర్తి-మోత్కురావుపేట గ్రామాల మధ్య నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రం నుంచి మేడిపల్లి, భీమారం, చందుర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీమారం మండలం మోత్కురావుపేట గ్రామంలో వేసిన శిలాఫలకం నుంచి చందుర్తి మండల కేంద్రం వరకు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చందుర్తి తహసీల్దార్ ఎండీ మజీద్‌కు రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కురావుపేట-చందుర్తి గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి 2017 సంవత్సరంలో రూ.19.70 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులను అటవీశాఖ అనుమతులు లేక నిలిచిపోయాయని, ఎమ్మెల్యే స్థానికంగా లేకనే పనులు నిలిచిపోయాయన్నారు. ఈ ప్రాంత ప్రజలతో పేగుబంధం ఉందని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో మూడు కిలోమీటర్లన్నర రోడ్డు నిలిచిపోయిందన్నారు. ఎక్కడో ఖమ్మం జిల్లాలో సీతారాంపూర్ ప్రాజెక్టులో 812 ఎకరాలు భూమి పోయిందని చందుర్తి, మేడిపల్లి, భీమారం



మండలాల్లోని రెవెన్యూ భూమిని అటవీశాఖకు అప్పగించారని, అప్పుడే అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి అనుమతిని ఇస్తేనే ఆ భూమిని ఇస్తామని ఎమ్మెల్యే అడ్డుపడితే నిర్మాణం పూర్తయ్యేదన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి, వేములవాడ, రుద్రంగి మండలాల్లోని 55 వేల ఎకరాలకు సాగునీరందించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప 20 వేల ఎకరాలకు నీరిచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగా ఈ ప్రాంత ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, చందుర్తి, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నరేశ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గొట్టె ప్రభాకర్, మ్యాకల గణేశ్, పులి సత్తయ్య, వేల్పుల దేవస్వామి, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, రమేష్, సంతపూరి బాలకృష్ణారెడ్డి, నేతికుంట జలపతి, 500 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా
# ధాన్యం కొనుగోలు చేయాలి

- ధాన్యం కొనుగోళ్లను ప్రతిరోజు పర్యవేక్షించాలి
- రైతులకు సీరియల్ టోకన్లు అందజేయాలి
- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్




**కరీంనగర్ ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 యాసంగి పంట కొనుగోలుపై ఫాక్స్ నోడల్ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 2022-23 సీజన్ యాసంగి పంట కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నోడల్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని సూచించారు. కేంద్రాలకు ధాన్యంతో వచ్చిన రైతు వివరాలతో పాటు ధాన్యం రకం మొదలైన వివరాలను కూడా ఖచ్చితంగా ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటికే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, ఇతర ప్రదేశాల నుండి కొనుగోలు కేంద్రాలకు రైతుల పేరిట వచ్చే బోగస్ ధాన్యం నిరోదించాలని, ఎట్టి పరిస్థితులలో అటువంటి వాటిని అనుమతించకూడదని ఆదేశించారు. కేంద్రాలకు వచ్చే ధాన్యం ఎరోజు కారోజు ఎఫ్ఎక్యూ ప్రమాణాలను పాటించడంతో పాటు ధాన్యాన్ని పట్టించాలని, తాలు ధాన్యం వేరుచేసిన వీడియో, ఫోటోలను తీయాలన్నారు. మిల్లులకు పంపే ముందు ఖచ్చితమైన ఎఫ్ఎక్యూ ప్రమాణాలు పాటించి, పంపినట్లయితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని, ఆ దిశగా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తరలించాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే గోనె సంచులతో ప్రతి సంచిని సరిచూసుకుని బాగున్నవాటికి మాత్రమే రశీదు ఇవ్వాలని, రాత్రిపూట, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను సీరియల్ నంబర్ ప్రకారం నమోదు చేయాలని అన్నారు. అకాల వర్షం పడినప్పుడు ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యాన్ని సంరక్షించేలా కాపాలాదారున్ని నియమించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం రూ.5వేలను చెల్లించి నూతన విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని తెలిపారు. రైతుల అకౌంట్ వివరాలు నమోదు విషయంలో జాగ్రత వహించాలని, రైతు ఖాతా కాకుండా వారి భార్య పిల్లల అకౌంట్ వివరాలను నమోదు చేసేటప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే నమోదు చేయాలని, అలాకాకుండా ఇతరుల వివరాలను నమోదు చేయాల్సిందిగా ఎవరైన సూచించినట్లయితే వాటిని నిరభ్యంతరంగా తిరస్కరించాలని పేర్కొన్నారు. ఖచ్చితమై ఎఫ్ఏక్యూ ప్రమాణాలను పాటించిన ధాన్యం తరలింపుకు పూర్తిగా సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల, పిఎసిఎస్ సొసైటీ సభ్యులు, నోడల్ అధికారులు, సీఓలు తదితరులు పాల్గొన్నారు.

# సుతిలి కొనుగోలులో ఏలాంటి అవినీతి జరుగలేదు

- కరోనా సమయంలోను రైతులకు అండగా నిలిచాం
- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని - ప్రభాతవార్త:** మంథని సింగిల్‌విండో పరిధిలోని ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగించిన సుతిలి కొనుగోలు అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణల్లో ఏలాంటి వాస్తవాలు లేవని తప్పుడు ఆరోపణలను పట్టించుకోవలసిన అవసం లేదని సింగిల్‌విండో చైర్మన్ కొత ్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం లాక్‌డౌన్ విధించి ప్రజలు ఎవరూ బయటికి రాని సమయంలో సహాకార సంఘం ద్వార వరిధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవటం జరిగిందన్నారు. 2020 ఫిబ్రవరి 15న తమ పాలకవర్గ ం ఏర్పడే నాటికి సహాకార సంఘం ఆధ్వర్యంలో 15 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా వాటిని జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు 34 కేంద్రాలకు పెంచుకోవటం జరిగిందన్నారు. కరోనా సమయంలో రైతులు ఇబ్బందులు పడకుండా గ్రామగ్రామాన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూశామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అత్యధికగగా ధాన్యం కొనుగోలు చేసి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కరోనా సమయంలో 3 సంవత్సరాలు వ్యాపార రంగంపైన ప్రభావం చూపించిందని జూట్‌మిల్లులో ఉత్పత్తులు నిలిచిపోవటంతో పశ్చిమబెంగాల్ నుండి వ్యాగన్ల ద్వార వచ్చే సుతిలి సరఫరా నిలిచిపోవటంతో సప్లై తగ్గి డిమాండ్ పెరిగిందన్నారు. దీనిని అదనుగా తీసుకున్న వ్యాపారస్థులు వారివద్ద ఉన్న సుతిలిని బ్లాక్ చేసి రెట్టింపు ధరలకు విక్రయించారని ఆయన తెలిపారు. దీనితో సుతిలి కొనుగోలు ఖర్చు పెరిగిందన్నారు. సుతిలి కొనుగోలులో ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. కరోనా సమయంలో ఉత్పత్తి లేక పోవటంతో అధికధరలకు



సుతిలిని కొనుగోలు చేయాల్సి వచ్చిందన్నారు. కరోనా సమయంలో సహాకార సిబ్బంది, పాలకవర్గ సభ్యులు రైతులకోసం పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారని ఆయన గుర్తుచేశారు. కొంతమంది వ్యక్తులు సహాకార సంఘం అభివృద్ధి చెందుతుంటే ఒర్వలేక సంఘంపైన ఆరోపణలు చేస్తున్నారని గతంలో కొంతమందిఫిర్యాదు చేయగా విచారణలో అన్ని సక్రమంగా ఉన్నాయని తేలిందన్నారు. సహాకర సంఘంలో ఏలాంటి నిధులు దుర్వినియోగం కాలేదని ఆయన స్పష్టం చేశారు.

# కొత్తపల్లి అక్కపల్లి చెరువులో మహిళ మృతదేహం

**- పోలీసుల వైఖరికి నిరసనగా ధర్నా రాస్తారోకో**
**-అదుపులో హత్యానిందితులు**
**- కామారెడ్డి సిఐ నరేష్**



గంభీరావుపేట, ప్రభాతవార్త : గంభీరావుపేట మండలం కొత్తపల్లి అక్కపల్లి చెరువులో ఒక మహిళా మృతదేహం మంగళవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన బరిగే నరసవ్వ మృతదేహంగా గుర్తించారు. అన్నారం గ్రామానికి చెందిన నరసవ్వ శనివారం తన కూతురు వివాహ నిమిత్తం పెండ్లి సామాగ్రి తీసుకొని ఇంటికి వెళ్లే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేశారు. ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు స్థానిక పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు. మూడు రోజుల అనంతరం నరసవ్వ శవం కొత్తపల్లి అక్కపల్లి చెరువులో ఉన్నట్లు గుర్తించారు. కిడ్నాప్ చేసిన వ్యక్తులు తాము హత్య చేసి మానేరు శివారులోని అక్కపల్లి చెరువులో పడవేసినట్లు నిందితులు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న వెంటనే బంధువులు పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికి తీశారు. శవాన్ని వెలికి తీయడంతో పోలీసుల వైఖరిని నిరసిస్తూ బంధువులు గ్రామస్తులు లింగన్నపేట ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదనంతరం కామారెడ్డి సిఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. నరసవ్వ పెళ్లి సామాగ్రి ఇంటికి తీసుకెళ్లే క్రమంలో ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకొని ఆమెను హత్యచేసి చెరువులో పడవేసినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో తమ కూతురు వివాహం ఉండి తల్లి హత్యకు గురికావడంతో కుటుంబీకులు బోరున విలపించారు. మృతురాలి భర్త కిషన్ జీవనోపాధికై గల్ఫ్ వెళ్లారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్ఐ మహేష్ పరిశీలించారు.



**అదుపులో హత్యా నిందితులు**
**- కామారెడ్డి సీఐ నరేష్**

కామారెడ్డి జిల్లా అన్నారం గ్రామానికి చెందిన బరిగె నరసవ్వ హత్యా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు కామారెడ్డి సీఐ నరేష్ తెలిపారు. వడ్లూరు గ్రామానికి చెందిన ప్రకాష్, సుకన్య భార్యాభర్తలతో పాటు వడ్లూరు గ్రామానికి చెందిన ఎల్లారెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం వేములవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ బలోపేతానికి ఉమ్మడి జిల్లాల్లో అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**– ముస్లింలకు ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా అందజేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలో మండలంలోని మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ తోఫాను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట వేసిందన్నారు. రంజాన్ తోఫాతో పాటు ఈసారి ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ప్రభుత్వం పైసలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రంజాన్ సందర్భంగా దుస్తులను అందించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందుకు తనవంతుగా 10 వేలు అందిస్తానని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచులు పోచయ్య, బాలయ్య, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు రషీద్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జగన్, మైనారిటీ నాయకులు హమీద్, సంధ్యారాణి శోభ, నులుగొండ శ్రీనివాస్, అనిల్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర స్వామి జయంతికి ఏర్పాట్లు చేయాలి



జగిత్యాల టౌన్, ప్రభాతవార్త : ఈనెల 23వ తేదినా అక్షయ తృతీయ రోజున జన్మించిన మహాత్మ బసవేశ్వర జయంతి కార్యక్రమం గురించి బసవేశ్వర కూడలి వద్ద చేయవలసిన పనుల గురించి జగిత్యాల వీర శైవ సమాజం నాయకులు మంగళవారం జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ను మర్యాదపూర్వకంగా కలిసి ఒక వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు వివరాలను చైర్మన్కు తెలిపారు. అటు జగిత్యాల ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ నరేష్ను కలిసిన నాయకులు ఒక వినతిపత్రాన్ని అందించారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ధ్యేయం అని జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం పట్టణంలోని పంక్షన్ హాల్లో ప్రభుత్వ నిరుపేద ముస్లీంలకు అందిస్తున్న రంజాన్ తోఫా బట్టలను లబ్ధిదారులకు జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ అందజేశారు. ఈసందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పండుగ లను ఘనంగా రాష్ట్రంలో పేద ప్రజలు నిర్వహించుకోవాలని సిఎం కేసిఆర్ బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు కొత్త దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పేదల ఆడపిల్లలకు వివాహాలకు తల్లి దండ్రులకు ఆర్థిక ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వ కళ్యాన లక్ష్మి, షాది ముబారక్ వంటి సంక్షేమ పథకా లను అందజేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని మతా లకు సంక్షేమ పథకాలను అందు తున్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో



మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, కౌన్సిలర్ చందన, సర్వర్మియా, ఎమ్మార్వో విజయ్ కుమార్ మాజిద్ కమిటి అధ్యక్షుడు సలీం రఫీక్ పాల్గొన్నారు.

# వరికొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి



ధర్మపురి, ప్రభాతవార్త : వరికొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తీగల ధర్మారంలో వరికొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని నేరుగా వరికొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఈవో అయ్యోరి రాజేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రోసిండిగులు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని చిన్నమెట్పల్లి గ్రామంలో మహిళ సంఘాలకు వడ్డీలేని రుణా మాపి ప్రోసిండిగులను సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో 56 మహిళ సంఘాలకు 8లక్షల 50వేల రూపాయాల ప్రోసిండగులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సురేందర్, లావణ్య, మహిళ సంఘాల, అధ్యక్షులు, లీడర్లు పాల్గొన్నారు.



# మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

గోదావరిఖని, ప్రభాతవార్త.

మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంజాన్ కానుకలను ముస్లిం సోదరులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండేందుకు సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి



చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌ను అధికారంలోకి మళ్ళీ తీసుకు రావాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, తహశీల్దార్ జాహిద్ పాషా, కో ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు, మత పెద్దలు జాహిద్ ఫాషా, మునవర్, హాజీ అలీ, మోహినోద్దీన్, అక్రం, జాహిద్ బేగ్, జానిమియా, బాబుమియా, రహమాన్, ఖాజా తదితరులున్నారు.

# పెట్రోల్ బంకులలో అగ్నిప్రమాదాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు మంగళవారం అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణ చేయాల్సిన కార్యచరణపై జిల్లాలోని



పలు పెట్రోల్‌బంకులల అవగాహన కార్యక్రామలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా 5వ రోజు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లిలోని విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వరీ ఫిల్లింగ్ స్టేషన్‌లో సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒక వేల అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్చలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచారు. కార్యక్రమంలో అదనపు అగ్ని మాపకుడు పి.మహేందర్ రెడ్డి, వాహన చోదకుడు పి.చంద్రయ్య, అగ్ని మాపకులు కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కోసం మే 1లోగా దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కోసం అర్హత గల షెడ్యూల్డ్ కులాల బాల, బాలికలు మే 1లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి జిల్లా నుంచి రెండు సీట్లు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థి వయసు 2017 జనవరి 1 నుంచి 2017 డిసెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం గ్రామాలలోని వారికి లక్షా యాభై వేలు, పట్టణంలోని వారికి రెండు లక్షల ఆదాయం మించరాదని, పుట్టిన తేదీ, ఆదాయం, కుల ధ్రువ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి దరఖాస్తు జతపరచాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుంచి తీసుకొని మే ఒకటిన సాయంత్రం 5గంటల లోపు పూర్తి చేసి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. రెండు కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన పక్షంలో మే 4న మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులు, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, సంబంధిత సర్టిఫికేట్లు జిరాక్స్ కాపీలు జతచేయని దరఖాస్తులు తిరస్కరించబడుతాయని తెలిపారు



## బేగంపేటలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

మంథని,(రామగిరి) - ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ బోనాలను గౌడ కులస్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో తాటివనంలో ఉన్న అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, పిల్లాపాపలు చల్లగా ఉండాలని, కరువుకాటకాలు రాకుండ ఉండాలని వారు వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర పద్మశంకర్‌గౌడ్, ఎంపిటిసి మారగోని కరుణ కుమారస్వామిగౌడ్, గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, వేముల కొమురయ్యగౌడ్, బిటుకు కొమురయ్య, తాడూరి లాలయ్యగౌడ్‌తో పాటు గౌడ కులస్థులు పాల్గొన్నారు.

## లక్ష్మికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నివాళులు

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు పోతరవేన క్రాంతికుమార్ తల్లి పోతరవేన లక్ష్మి ఇటీవల మృతిచెందగా మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ పరామార్శించి నివాళులు అర్పించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తో కలిసి వెళ్లిన రాజేందర్ లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్‌ను పరామార్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకుల ఉన్నారు.



## పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న పోటీపరీక్షలు రాసే అభ్యర్థులు ప్రభుత్వ గ్రందాలయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దీనికోసం గ్రందాలయాల్లో అన్ని వసతులు కల్పిస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శాఖా గ్రందాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిద ఉద్యోగ, పోటీ పరీక్షలకు సిద్దమయ్యే అభ్యర్థులకు తనవంతుగా అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు. విజ్ఞాన భండారంగా పిలువబడే గ్రంధాలయంలో అన్ని వసతులు కల్పించటానికి కృషిచేస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారి కోసం గ్రందాలయం సమీపంలో మరోగదిని అద్దెకు తీసుకుని వారికి తన స్వంత ఖర్చులతో కూలర్లు, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు సాధించుకుని ప్రయోజకులుగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష అని ఆయన అన్నారు. మారుమూల ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.




## ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



వేసవి కాలంలో ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని ఆవరణలో కార్మికులకు సింగరేణి ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రామస్వామి, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ మెనేజర్ మాధవ రెడ్డి, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ డి.నర్సయ్య, సంక్షేమాధికారి డి.గణేష్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్‌షిప్‌లోని 22 ప్లాట్‌లకు మే 2న వేలం నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో రాజీవ్ రహదాకి ఆనుకొని రామగుండం పట్టణానికి అతీ సమీపంలో ఉన్న రాజీవ్ స్వగృహ అక్షయ టౌన్ షిప్‌లోని 22 ప్లాట్లకు మే 2న ఉదయం 10.30గంటలకు గోదావరిఖని బస్టాండ్ దగ్గర గల సింగరేణి కాలరీస్ కమ్యూనిటీ హాల్ భౌతిక వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు 10వేల రూపాయల ఈఎండి జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పేరున డిడి తీసి వేలంలో పాల్గొనాలని, దీనికి సంబంధించిన ప్రీ బిడ్ సమావేశం ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 150 నుంచి 470 స్క్వేర్ యార్డ్ సైజ్‌లలో ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, ప్లాట్‌లకు సంబంధించిన మరన్ని వివరాల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలని, అలాగే పెద్దపల్లి జిల్లా వెబ్ సైట్ నుంచి వివరాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.

## గ్రామాల్లో మంచినీటి సరఫరాపై క్షేత్రస్థాయిలో పరిశీలించండి

**- ఎంపిడివో రమేష్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని అన్ని గ్రామపంచాయితీల్లో మంచినీటి సరఫరా మిషన్ భగీరథ మంచినీటని సరఫరా పైపులైన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా లేవా మంచినీటికోసం ప్రజలు ఏమైన సమస్యలు ఎదుర్కొంటున్నారా అనే దానిపై మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 19 ఎంపిడివో కార్యాలయంలో నివేదికలు అందించాలని ఎంపిడివో రమేష్ తెలిపారు. ఈ మేరకు కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి సరఫరా ఏవిధంగా ఉంది ప్రజలు ఏమైన ఇబ్బందులు పడుతున్నారా వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి నివేదికతో మండ పరిషత్తు కార్యాలయానికి రావాలని ఆయన ఆదేశించారు.

## నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని సింగిల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈనెల 19న జడ్పీ చైర్మన్ పుట్ట మధు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సంఘం పరిధిలోని ఎక్లాస్‌పూర్, ఖానాపూర్, గోపాల్‌పూర్, సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు,రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా..

**11వ వేజ్‌బోర్డులో జాతీయ కార్మిక సంఘాలు అగ్రిమెంట్ చేయాలి**

**- టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 11వ వేజ్‌బోర్డులో జాతీయ కార్మిక సంఘాలు అగ్రిమెంట్ చేయాలని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఓసిపి 3 ఎస్అండ్‌డి సెక్షన్‌లో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 11వ వేజ్‌బోర్డులో 9వ సారి సమావేశం జరుగుతుందని, వేజ్‌బోర్డు ఆలస్యం చేయడం వల్ల కార్మికులు తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురవుతున్నారని అన్నారు. అలవెన్సుల ఫ్రీజు లేకుండా వేజ్‌బోర్డు స్టార్ట్ అయిన తేదీ నుంచే చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవాలని, అదేవిధంగా అలవెన్స్‌లపై ఐటి రియంబర్స్‌మెంట్ ద్వారా అగ్రిమెంట్ చేసుకోవాలని, ఏదైనా ప్రమాదంలో కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందేవిధంగా మాట్లాడాలని అన్నారు. టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికులు ఇచ్చిన 10 హామీలలో 9 హామీలను టిబిజికెఎస్ నెరవేర్చిందని అన్నారు. మిలిగిన మారుపేర్ల మార్పునకు న్యాయ పరమైన సమస్యలతో ఆలస్యం జరుగుతుందని, దాన్ని కూడా త్వరలోనే



పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం వివిధ యూనియన్ల నుంచి టిబిజికెఎస్‌లో చేరిన 30 మంది నాయకులు, 70 మంది కార్మికులకు ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అటుకుల రవీందర్ రెడ్డి, కొంగర రవీందర్, కొత్త సత్యనారాయణ రెడ్డి, దేవ వెంకటేశం, బాలయ్య, కర్క శ్రీనివాస్, దశరథం గౌడ్, కె.నర్సింహులు, కోల కనకయ్య, కొప్పుల శ్రీనాథ్, చంద్రమౌళి, బేతి చంద్రయ్య, దాసరి శ్రీనివాస్, లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆకుల రాజయ్య, సమ్మయ్య, నర్సయ్య, రాకేష్ కుమార్, రాజమౌళి, సదయ్య, కౌటం శ్రీనివాస్ తదితరులున్నారు.

# మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు బిఎంఎస్ కృషి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు బిఎంఎస్ కృషి చేస్తుందని అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బొగ్గు గని కార్మికులకు జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందంలో మినిమం గ్యారెంటెడ్ బెన్‌ఫిట్ 19శాతం సాధించేందుకు బిఎంఎస్ ఎంతగానో కృషి చేసిందని అన్నా రు. ఇది ఒక చారిత్రాత్మకమైన ఒప్పందం అని చెప్పుకువచ్చారు. ఇదే విధంగా మెరుగైన అలవెన్స్‌లు, వేతన ఒప్పందం సాధించేందుకు కూడా కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జెబిసిసిఐ సమావేశంలో పరిష్కారం



కాని పక్షంలో ఆందోళనలు చేపడుతామని, దీని కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వడ్డెపల్లి కుమారస్వామి, వై.సారంగపాణి, పెండం సత్యనారాయణ, మాదాసు రవీందర్, నూతి శ్రీమన్నారాయణ, ప్రమోద్ కాషల్, మంచినీళ్ల స్వామి, బానోతు రంజిత్ కుమార్, ఎండి.ముస్తాఫా, ఉప్పులేటి శంకర్, సాంబయ్య, శేఖర్, నర్సింహ రావు, రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పేద ముస్లింల కళ్లల్లో ఆనందం నింపేందుకే రంజాన్ కానుకలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పేద ముస్లింల కళ్లల్లో ఆనందం నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా కానుకలను అందిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ముస్లిం మహిళలకు ముఖ్యమంత్రి రంజాన్ పండుగకు అందించే కానుకలను పంపిణీ చేశారు. ముస్లింలు పండుగలను ఆనందోత్సవాహ మధ్య నిర్వహించుకునేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ముస్లిం కుటుంబాలే కాకుండా క్రైస్తవులు, కానుకలను అందిస్తున్నారని తెలిపారు.

**దేశానికి వెన్నెముక రైతన్న..**

దేశానికి వెన్నుముక రైతన్న అని పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో పది లక్షల రూపాయలతో రైతు ఎడ్ల బండి ప్రతిమ నిర్మించంగా ఎమ్మెల్యే దాసరి హాజరై ప్రారంభించారు. అనంతరం సింగల్ విండో మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపిపి బాలాజీ రావు, జడ్పిటిసి మినపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు అనంత రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, కెడిసిసి జిల్లా డైరెక్టర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గరెపల్లి సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్‌కు గత వారం క్రితం గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మేడికోవర్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. తాము వెంట తీసుకెళ్లిన 5 వేలతో ప్రవీణ్‌కు వైద్య పరీక్షలు చేయించగా ఇంజియో గ్రామ్ చేయాలని 30 వేల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. 30 వేలు డిపాజిట్ చేస్తే మిగతా సర్జరీ ఆరోగ్యశ్రీలో చేస్తామని వైద్యులు సూచించారు. చేతిలో ఇంట్లో చిల్లిగవ్వలేని ఈ నిరుపేదను దాతలు



ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆర్థికసాయం అందించే దాతలు 9848545943 నెంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా సాయం అందించాలని కోరారు.

# వీణవంక పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ

వీణవంక, ప్రభాత వార్త:



సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం వీణవంక పోలీస్ స్టేషన్ ను కమీషనర్ ఆఫ్ పోలీస్ సుబ్బారాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పోలీస్ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డిలు ఉన్నారు.

# అంగన్ వాడీ స్కూల్‌లో ప్రీ స్కూల్ మేళ



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక అంగన్‌వాడీ స్కూల్‌లో ప్రీస్కూల్ మేళ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్యామలదేవి హజరైన్నారు. ఆమె మాట్లాడుతూ.... అంగన్‌వాడీ స్కూల్‌లో ప్రైవేటు స్కూల్స్‌కి దీటుగా అంగన్‌వాడీ టీచర్లు బోధించడం జరుగుతుందని, చిన్న పిల్లలకు పోషకాలతో కూడిన భోజనం పెట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా బాలింతలకు, చిన్న పిల్లలకు పోషకాలతో కూడిన భోజనంతో పిల్లల ఎదుగుదల గుర్తించి వారి తల్లులకు తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాబట్టి తల్లిదండ్రులు అంగన్‌వాడీ స్కూల్‌లకు చిన్న పిల్లలను పంపించి ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని కోరారు. పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ స్కూల్ టీచర్ అన్నపూర్ణ, శ్రావణి, వినోద, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పెగడ చందు ప్రమాదవశాత్తు మరణించగా, బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి మంజూరైన చెక్కును మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి రెండు లక్షల రూపాయల చెక్కును మృతుని తండ్రి పెగడ అయిలయ్యకు ఎమ్మెల్యే దాసరి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పట్టణాధ్యక్షుడు గణపతి, తిప్పారపు దయాకర్, కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు వహీద్, ఎఎంసి డైరెక్టర్ బోయిని ముత్యాలు, అక్బర్, సతీష్, మొయిన్, సమీర్, ప్రశాంత్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుకు ధీమా ప్రమాద బీమా..

**-చనిపోయిన రైతు కుటుంబానికి అండగా నిలిచిన రైతు భీమా పథకం**

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
రైతుకు ధీమా ప్రమాద భీమా అని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతుకు ప్రమాద భీమా కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర మని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. మండలంలోని సైదాబాద్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన రైతు కొలుగూరి గోపాల్ భార్య పద్మకు రైతు ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయల ప్రోసిడింగ్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... రైతుకు భీమా, భరోసా కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, రైతు లేనిదే రాజ్యం లేదని, అలాంటి రైతును అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతుకు గిట్టుబాటు ధర, దళితులకు దళిత బంధు, వృద్ధులకు, వికలాంగులకు ఆసరా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మీరు మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి చేయడానికి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, నన్ను ఆశీర్వదించండి అంటూ అప్యాయంగా గ్రామస్థులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ రాకతో సైదాబాద్ గ్రామం పులకరించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాము, పలువురు వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకుషాపూర్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన కంటి వెలుగు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరం విజయవంతంగా ముగిసింది. కంటి వెలుగు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వైధ్యాధికారి డాక్టర్ సన, డాక్టర్ మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్ కె. స్వరూప, కాప్తోమెట్రిస్ట్ అమరేందర్, డిఈఓ పవన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీముఖ సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు ఎన్. కోమల, నిర్మల, రమ, సిఏలు పద్మ శారద, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్లను దుర్వినియోగపరిస్తే చర్యలు



**మల్యాల, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారులు తమ యూనిట్లను దుర్వినియోగపరిస్తే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మల్యాల ఎంపిడివో వెంకటేశం అన్నారు. మంగళవారం ఆయన మల్యాల మండలం గొర్రెగుండం గ్రామంలో దళిత బంధు పథకం ద్వారా నెలకొల్పిన 18 యూనిట్లను సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత లబ్ధిదారులతో సమావేశమై యూనిట్లను సక్రమంగా నిర్వహించుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి రాజ్ కుమార్, సర్పంచ్ సుంకె లచ్చన్న, ఉప సర్పంచ్ అన్నపు తిరుపతి, పంచాయతతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయుటకు బి ఐపాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై ఫిర్యాదు చేయుటకు గాను టిఎస్ బి ఐపాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్ ఏర్పాటు చేశారు. అనుమతి లేని ప్లాట్లు, వెంచర్లు, శికంలో నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలు ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు తొలగించేందుకు, అడ్డుకునేందుకు టిఎస్ బి ఐపాస్ ఎన్‌ఫోర్స్ మెంట్ పోర్టల్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఫిర్యాదుదారులు ఈ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు క్షేత్రస్థాయిలో తనీఖీలు చేసి ఉల్లంఘనలు నిజమని తేలిన వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు అట్టి ఉల్లంఘనల తీవ్రతను బట్టి కూల్చివేయడం లేదా జరిమానా విధించే అవకాశమున్నది.

**- ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు..**

పురపాలక శాఖ నూతనంగా తెచ్చిన ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్ ను పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ కరీంనగర్ చే ప్రత్యేక



కమిటిని ఏర్పాటు చేశారు. ఇందులో ఎల్ - 1 బృందంలో జమ్మికుంట మండల తహశీల్ధార్ బండి రాజేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ బర్పాటి రమేష్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. రాజయ్య, ఆర్ అండ్ బి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాపురెడ్డి, ఎల్ - 2 బృందంలో కె. ప్రదీప్ కుమార్, టిపిఎస్ ఎల్ - 3 బృందంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ ఉంటారు.

**-ఫిర్యాదు చేసే విధానం..**

1) పట్టణ పరిధిలో ఏదైనా అక్రమ నిర్మాణం, అక్రమణ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. 2) ఫిర్యాదుదారు పూర్తిపేరు, ఈ మెయిల్ ఐడి, నిర్మాణం లేదా అక్రమణ జరిగిన ప్రాంతం పేరు, ఫోటోలు ఆన్‌లైన్ ఆప్‌లోడ్ చేయాలి. 3. ఎల్ - 1 బృందం ఈ ఫిర్యాదును పరిశీలిస్తుంది. చర్యలు తీసుకోవాల్సి ఉంటే టిసివోలు (ఎల్ - 22) బృందం పరిశీలనకు కాపీని పంపిస్తారు. 4) టిపివోలు ఎల్ - 1 బృందం వారు ఆన్‌లైన్‌లో పంపిన కాపిని పరిశీలించి కమీషనర్ కు నివేదిక అందజేస్తారు. నిర్మాణం అక్రమమా, సక్రమంగా జరుగుతుందా...? ఒకవేళ నిర్మాణం అక్రమంగా జరిగితే విధించాలా లేక కూల్చివేయాలా.... ? అనే నిర్ణయాన్ని కమీషనర్ తీసుకుంటారు. తిరిగి పరిశీలకులు చర్యలు తీసుకోవాలని ఎల్ - 1 కు సిఫార్సు చేస్తారు. 5) కాగా ఫిర్యాదును 22 రోజుల వ్యవధిలో పరిష్కరించాలి, ఫిర్యాదుదారు వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. 6) ఫిర్యాదు మేరకు నిర్మాణదారునికి షోకాజు నోటీసు జారీ చేయబడుతుంది. ఇట్టి షోకాజు నోటీసు విషయమై నిర్మాణదారు వారం రోజులలోగా సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. 15 రోజులలో స్వతహగా కూల్చివేసుకోవాల్సి ఉంటుంది. లేని యెడల ఎల్ - 1 బృందం ఆధ్వర్యంలో ఇట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తారు లేదా జరిమానా విధిస్తారు.

## కాళేశ్వరం జలాలతో పెరిగిన సాగు విస్తీర్ణం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**



**మల్యాల, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర రైతాంగం సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ ఆలోచన విధానం వల్ల ఈనాడు కాళేశ్వరం జలాలతో పంటల విస్తీర్ణం పెరిగిందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. రైతులకు బాసటగా రైతుబంధుతో పాటు రైతుభీమా, ఉచిత విద్యుత్ అందించి కాళేశ్వరం జలాలను కూడా అందుబాటులోకి తెచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. మంగళవారం మల్యాల మండలం రామన్నపేట, మద్దుట్ల, గొల్లపల్లె, ముత్యంపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కేంద్రాలలో రైతులకు తగిన వసతులు ఏర్పాటు చేసి అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. రైతులు దళారులను నమ్మవద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, ఐలనేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, గడ్డం జలజ మల్లారెడ్డి, ఫాక్స్ సీఈవో మిట్టపల్లి గోవర్ధన్, ముత్యంపేట ఉప సర్పంచ్ త్రినాధ్ లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు మహిళ ఆత్మహత్యాయత్నం

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు మంగళవారం ఓ యువతి విషం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కలకలం రేపింది. మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన నిర్మల అనే మహిళ ఈ అఘాయిత్యానికి పాల్పడింది. తన ఇంటి వద్ద హద్దు ఏర్పాటు చేసుకున్న దాన్ని అక్రమంగా తొలగించారని ఆరోపిస్తూ స్టేషన్ కు వచ్చి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా దారిహద్దు వివాదంపై గ్రామస్థులు కొందరు మల్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈక్రమంలో సదరు మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ప్రస్తుతం జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

## అభివృద్ధి పనులకై ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని కలిసిన అంకుషాపూర్ ప్రజా ప్రతినిధులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
అంకుషాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల కొరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ని మంగళవారం ఆయన నివాసంలో అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, ఇతర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో అవసరమున్న అభివృద్ధి పనులను మంజూరు చేయాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, సిసి రోడ్లు, రేషన్ షాపును కేటాయించాలని కోరగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కడిపికొండ తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి, నాయకులు సాంబశివ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపు ఐలయ్య, బాల కొమురు, తిరుపతి రావు, పంచాయతీ కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపి అరవింద్‌ని కలిసిన జగిత్యాల నాయిబ్రాహ్మణ నాయకులు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో బిజెపి నాయకులు డా. భోగ ప్రవీణ్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాచర్ల విజయ్, కార్యదర్శి గంగిపెల్లి వేణుమాధవ్, రాచమల్ల శ్రీనివాస్, కొదురుపాక నారాయణ, చిట్యాల కిష్టయ్య, భూపతి, అంజయ ్య, మధు, గంగమల ్లయ్య, లక్ష్మణ్, పెండెం చిన్న గంగాధర్, గంగిపెల్లి గణేష్, గంగిపెల్లి శేఖర్, నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -కరీంనగర్ సుడా చైర్మన్ జీవీఆర్

మానకొండూర్,ప్రభాతవార్త :



కంటి వెలుగు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా జీవి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారం గ్రామంలో కంటి వెలుగు శిభిరాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా జీవిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కంటి చూపు లోపంతో ఎవరు బాధవడవద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ బొట్ల కిషన్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పడకంటి వీరేశం, ఎస్ఎమ్‌సీ చైర్మన్ పురం అనిల్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు రాయికంటి కిరణ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, రాచర్ల రామస్వామి, ఆట్ల గట్టయ్య, ఆరెల్లి గోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా బక్కూరి రమేష్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

కమీషర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఆడ్మినేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంకు సంబంధించిన కేసులను వాదించుటకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది బక్కూరి రమేష్‌ను నియమించినట్లు మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇట్టి ఆవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## కుస్తాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకుని కంటి పరీక్షలు జరిపించుకుని తగు మందులను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , ఎంపిడిఒ, మండల వైద్యాధికారి వాహిని, ప్రాథమిక హెల్త్ సెంటర్ సిబ్బంది, ఎంపిటిసి, ఉపసర్పంచ్, సెక్రటరి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## టిబిసి ఐకాస రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి జిల్లాల నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కరీంనగ ర్, సిరిసిల్లరాజన్న, పెద్దపెల్లి జిల్లాలకు చెందిన బిసి నాయకులకు పదవులు దక్కాయి. బతికెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది క్యాస రఘునందన్‌రెడ్డిని టిబిసి ఐకాస రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యవర్శిగా, జిల్లా కేంద్రానికి చెందిన ఎల్లాపి నేత వెలముల ప్రకాష్‌ను టిబిసి ఐకాస రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, ఇదే జిల్లాలోని కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన బిసినేత చిందం మనోహర్‌ను టిబిసి జేఎసి రాష్ట్ర కార్యదర్శిగా, సిరిసిల్ల రాజన్న జిల్లాలోని వేములవాడకు చెందిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నేత చిలుక రమేష్, ఆ జిల్లా టీబిసి ఐకాస అధ్యక్షుడిగా పనిచేస్తుండగా టిబిసి ఐకాస రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా, కరీంనగర్ జిల్లాకు చెందిన టిబిసి ఐకాస నేత పి. విశ్వముఖ చారిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, పెద్దపెల్లి జిల్లాలోని గోదావరిఖనికి చెందిన మున్నూరుకాపు నేత శ్రీనివాస్‌ను టిబిసి ఐకాస రాష్ట్ర కార్యదర్శిగా హైదరాబాద్‌లో టిబిసి ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం బిసిల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం తమ వంతు బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని ఎన్నికయిన వారితో రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి టిబిసి ఐకాస నాయకులు బండారి విజయ్, సింగం భాస్కర్, కస్తూరి శ్రీమంజరి, సింగం పద్మ లత, కె. లక్ష్మణ్, ములస్తం శివప్రసాద్, ఎ ం. కృష్ణమూర్తి, రుద్రరవి, చిందం మనోహర్, రాచర్ల









కృష్ణ, పుప్పాల కిషోర్ కు మా ర్ , టిబిసి ఐకాస సం క్షేమ, యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, మహిళ ్, విద్యార్థి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించాలి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఇరవై రోజుల క్రితం మక్కలు క్వింటాళ్ళు రూ.2100-2200లు ధర వచ్చిందని కానీ గత రోజుల నుండి ధర దాదాపుగా రూ.1820-1850గా ధర వస్తుందని దీంతో రైతులు చాలా నష్టపోతున్నారాన్నారు. వెంటనే ప్రభుత్వం మద్దతు ధర రూ.1962లు చెల్లించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఇప్పటికే రైతులు వరి వేసి ఆకాల వర్షాల కారణంగా పంట నష్టపోయి ఆందోళన చెందుతున్నారాన్నారు. మొక్కజొన్న పంట వచ్చిన ధరలేక రైతులు దిగాలుగా ఉన్నారాన్నారు. వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు.

## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సూపర్ టాలెంట్ కిడ్ అవార్డు అందుకున్న

### పారమిత విద్యార్థి

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



స్థానిక కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి వరుణ్ అయాన్ష్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు అందజేసే సూపర్ టాలెంట్ కిడ్ అవార్డు అందుకున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ సంజయ్ భట్టా చార్య తెలిపారు. వరుణ్ ఆఫ్రికా సంగీత వాయిద్యమయిన జెంబే పైన వివిధ రకాల రాగాలను లయబద్ధంగా వాయించి అంతర్జాతీయ స్థాయిలో ఈ అవార్డును సాధించాడు. సూపర్ టాలెంట్ కిడ్ అవార్డును సాధించిన వరుణ్‌ను పారమిత విద్యా సంస్థల డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, అనూకర్‌రావు, ప్రసూన, వియుఎం ప్రసాద్, రాకేష్, వినోద్‌రావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, హరిప్రియ, సంగీత ఉపాధ్యాయుడు జితుమని శర్మ ప్రత్యేకంగా అభినందించారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డు స్వాధీనం చేసుకున్న వూటూరి అశోక్ బాబు దంపతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పొలాస సహస్ర లింగాల దేవాలయంలో మంగళవారం, మాస శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రానికి చెందిన ఉటూరి అశోక్‌బాబు, రమాదేవి దంపతులు, సహస్ర లింగాలకు ఏకకాలంలో అన్నపూజ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి సహస్రలింగాల దేవాలయం చేరుకుని, సహస్ర లింగాల దాతలు, ఏక సమయంలో అన్నపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ విషయం గుర్తించిన వండర్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును అశోక్‌బాబు రమాదేవి దంపతులకు అందజేశారు. 3000 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో సహస్ర లింగాల దేవాలయం ఫౌండర్ నలుమాస్ గంగాధర్, ఆలయ ట్రస్టు సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్‌వాడీ వార్షికోత్సవ దినోత్సవం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని ఆరపేటలోని అంగన్‌వాడీ కేంద్రాలు 3,2లో వార్షికోత్సవ దినోత్సవ వేడుకలను మంగళవారం మెట్‌పల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక యొక్క ప్రాముఖ్యత, పిల్లల మేధోవికాసంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో ఆట, పాట, కథ, సృజనాత్మకత, సాంస్కృతిక, శారీరక అభివృద్ధి, భాష నేర్చుకునే పద్ధతులు, బడికి సంసిద్ధత వివిధ అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. గత సంవత్సరం అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన ప్రీ స్కూల్ పిల్లల కార్యక్రమాలను పిల్లల చేత చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంక గంగాధర్, సూపర్‌వైజర్ హైమదీబేగం, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, ఆయాలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



# మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలు కొనగోలు చేయాలి

చొప్పదండి (ప్రభాతవార్త):

ప్రభుత్వం మార్క్‌ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేసి మక్కలను కొనుగోలు చేయాలని రైతు సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడగండ్ల వానల వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వడగండ్ల వాన వల్ల రైతులకు దిగుబడి రాలేదని ఆవేదన చెందారు. మార్కెట్‌లో క్వింటాల్ ధర 2300 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 1800 రూపాయలకు పడిపోయిందని అన్నారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేసి మక్కల కొనుగోలు చేపడితే రైతులకు కొంతమేరకు లాభం జరుగుతుందని అన్నారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు.

# రెడ్డి సంఘ భవన నిర్మాణానికి పది లక్షలు మంజూరు

## - హర్షం వ్యక్తం చేసిన రైతులు

చొప్పదండి (ప్రభాతవార్త):

చొప్పదండి పట్టణంలోని విజయనగరం వడమర రెడ్డి సంఘ భవన నిర్మాణానికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పది లక్షల నిధులను మంజూరు చేయగా పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రైతులు గంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి పది లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రైతులను ఎవరు పట్టించుకోలేదని అన్నారు. రైతుబీమా, రైతుబంధు పథకాలు అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా సిఎం కెసిఆర్ నిలుపుతున్నారనిఅన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# మన వారసత్వ సంపదను కాపాడుకోవాలి

చందుర్తి, (ప్రభాతవార్త) :

ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలని ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వారసత్వ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన దేశంలో ఉన్న ప్రపంచ వారసత్వం కట్టడాలు, నిర్మాణాల ఫోటో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ మాట్లాడుతూ ఒక దేశం గొప్పదనాన్ని అక్కడి సంస్కృతి, వారసత్వ సంపదలే ప్రపంచానికి చాటుతాయని చారిత్రక కట్టడాలు అత్యంత విలువైన సంపదలు. భారతదేశంలో తాజ్‌మహల్, అజంతా, ఎల్లోరా గుహలు, సూర్య దేవాలయాలు, పశ్చిమ కనుమలు, ఎర్రకోట వంటి అనేక అద్భుత చారిత్రక కట్టడాలున్నాయని, తెలంగాణాకు తలమానికమైన రామప్ప ఆలయం యునెస్కో వారసత్వం గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమన్నారు. మానవ చర్యల మూలంగా రోజు రోజుకు మన పురాతన చారిత్రక కట్టడాలు కళను కోల్పోతున్నాయని అన్నారు. ముఖ్యంగా పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, కాలుష్యమే దీనికి కారణమన్నారు. బాల్యదశ నుంచి విద్యార్థులందరూ మన దేశ ఘనమైన చరిత్ర సంస్కృతి, వారసత్వ సంపద పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అఖిల, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా మహాలింగార్చన

వేములవాడ, (ప్రభాతవార్త) :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మాసశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శ్రీస్వామివారికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానాచారునయులు భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు.

# ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు

గంభీరావుపేట, (ప్రభాతవార్త) :



గంభీరావుపేట మండలంలో అతివేగంగా నడుపుతున్న ఇసుక ట్రాక్టర్లపై మంగళవారం సాయంత్రం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. తహసీల్దార్ నుండి కూపన్లు తీసుకుని అతివేగంగా రోడ్లపై నడుపుతున్న 20 ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. పరిమ్షన్ ఉండి అతివేగంగా ఇసుక ట్రాక్టర్లు నడిపిన పక్షంలో చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# నేడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

చొప్పదండి (ప్రభాతవార్త):

పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ముస్లిం సోదరులు హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ విందును ఏర్పాటు చేశామని తెలిపారు.

# భూపాలపట్నంలో పోల్ టూ పోల్ తనిఖీలు

చొప్పదండి (ప్రభాతవార్త):

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పోల్‌టూ పోల్ తనిఖీలను నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎఇ వి. గంగాధర్, డిఇ ఎం తిరుపతి ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఎఎఇ, ఎఇలు, జెఎఇ, సబ్ ఇంజనీర్లు, ఒ అండ్ ఎమ్ సిబ్బందితో సుమారు 60 మంది బృందంతో కూడి 700 సర్వీస్ మీటర్లను తనిఖి చేశారు. తనిఖీలో భాగంగా 24 విద్యుత్ చౌర్యం కేసులను నమోదు చేశారు. పదిమీటర్లు ఇంటిలోపల నుండి బయటకు మార్చారు. సీల్స్ లేనిమీటర్లకు సీల్స్ వేశారు. ఈ సందర్భంగా ఎస్.సి. ఎస్.టి. వినియోగదారులకు ప్రభుత్వం కల్పించే 100 యూనిట్ల సబ్సిడిపై విద్యుత్ వినియోగదారులకు అవగాహాన కల్పించారు.

# సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి (ప్రభాతవార్త):



పట్టణంలోని సాయిబాబా ఆలయానికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పాపేట్ల రవీంద్రనాథ్ వసంత దంపతులు ఆలయానికి 53వేల విలువ గల వెండి కిరీటం 12 వేల రూపాయలు విలువ గల చెమ్మలు ఆలయ కమిటికి అందజేశారు. 2వ వార్డు కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ శ్రావణి దంపతులు అన్నప్రసాదం భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతిరామకృష్ణ, ఆలయ ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూస రాము, కటకం మహేష్, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, దూస లక్ష్మినర్సయ్య, కొల్లూరి ఆనందం, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, సింగిరెడ్డి సుధాకర్, మహిళా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

గంగాధర (ప్రభాతవార్త):

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. యాసంగి పంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చి చేరుతుందని, ఒ వైపు వాతావరణం మబ్బులతో ఉండడంతో రైతుల గుండెల్లో గుబులు మొదలైందని అన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం జాప్యం అయితే అకాల వర్షాలు పడితే రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, వరి కోతలు మొదలై 15 రోజులు అయ్యి ధాన్యం సైతం ఆరడంతో తొందరగా కేంద్రాలు ప్రారంభం అయితే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఆదుకోవాలని కోరారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గంగాధర (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గంగాధర ఎస్సై అభిలాష్ అందించిన వివరాల ప్రకారం వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన మంద రాములు (35) తండ్రి లచ్చయ్య ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత నెల రోజుల క్రితంభార్య భర్తల మధ్య గొడవ పడినట్లు తెలిపారు. మద్యానికి బానిసైనట్లు మృతుని భార్య కాపురానికి రాను అనడంతో సోమవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను నిర్ధేశిత సమయంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎలిగేడు మండలంలో పర్యటించిన కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని అభివృద్ధి పనులపై తహశీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారుల సమీక్షించారు. ఎలిగేడు మండల పరిధిలో వచ్చే రెవెన్యూ సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను తిరస్కరించాల్సి వస్తే దానికి గల కారణాలను వివరించాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ధరణి ద్వారా రిజిస్ట్రేషన్లు సకాలంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ధరణిలో వచ్చే టిఎం 33 మాడ్యూలర్ సవరణలు, ఇతర ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి విచారణ చేపట్టి అర్హత మేరకు సత్వరమే పురిష్కరించాలని ఆదేశించారు. ఎలిగేడు మండల పరిధిలో మన ఊరు మన బడి కింద చేపట్టిన అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయని, మిగిలిన పాఠశాలల్లో సైతం పనులు వేగంగా పూర్తి చేసి నూతన విద్యా సంవత్సరంలో మెరుగైన వసతులతో పిల్లలకు అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ బద్రి శ్రీనివాస్, తహశీల్దార్ నాగరాజమ్మ, ఎలిగేడు ఎంపిపి స్రవంతి మోహన్ రావు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ధాన్యం దిగుబడి ప్రకారం ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో యాసంగి ధాన్యం దిగుబడి ప్రకారం ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సమీక్షించారు. జిల్లాలో యాసంగి పంట కోతల ఆధారంగా ఆ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, గతంలో 1000 మెట్రిక్ టన్నుల కంటే అధికంగా కొనుగోలు చేసి కేంద్రాల వద్ద అత్యవసరమైతే అదనపు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, మౌళిక వసతుల కల్పన, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకొని ప్రారంభించాలని సూచించారు. యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు కోటి 6లక్షల గన్ని బ్యాగులు అవసరమవుతాయని, ప్రస్తుతం మన వద్ద 56లక్షల నూతన గన్ని బ్యాగులు, రైస్ మిల్లర్ల వద్ద 8లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. రైస్ మిల్లర్ల వద్ద ఉన్న గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్లను అలాట్ చేస్తూ గన్ని బ్యాగులు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకరా అధికారి మైకెల్ బోస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఉపాధి హామీ పనులలో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా చూడాలి

**- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ హరితహారం, నర్సరీల నిర్వహణ పెంపకంప ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు, ఇతర అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పనులలో ఎక్కువమంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని, గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా గ్రామపంచాయతీలలో రికార్డుల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, పనిప్రదేశాలలో వర్క్ సైట్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు ఎప్పటికప్పుడు జాబ్ కార్డులను అప్‌డేట్ చేయాలని, మండల స్థాయిలో వర్క్‌షాపులను నిర్వహిస్తూ మోడల్ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఈజిఎస్, తెలంగాణ హరితహారం కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలను జారి చేయడంతోపాటు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, డిఆర్డిఓ శ్రీలతారెడ్డి, ఎంపిడిఓలు, పిఓలు, ఎంపీఓలు, ఎపీఓలు, ఈసీలు, జేఈలు, సీఓలు, ఎఫ్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

# డిపాజిట్ దక్కించుకునేందుకే కాంగ్రెస్ పాదయాత్రలు

- కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలను అపహాస్యం చేసిన బిఆర్ఎస్
- సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేకనే అసత్య ఆరోపణలు
- రామగుండంను బొందగడ్డగా మార్చింది కాంగ్రెస్ పార్టీ కాదా ?
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై సైటైర్లు వేసిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో కనీసం డిపాజిట్‌నైనా దక్కించుకోవాలని కాంగ్రెస్ పాదయాత్రలు మొదలు పెట్టిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 ఏళ్ల కాలం పాటు సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని, రాష్ట్రాన్ని నాశం చేసిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. శ్రీపాద ప్రాజెక్ట్‌లో ఒరిగిందేమీ లేదని అన్నారు. కాలువల్లో, చెరువుల్లో నీళ్ల లేక తెలంగాణ నేల నెర్రలు వాసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో త్రీ ఎకరాకు సాగునీరు అందరూ తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలంగా వర్ధిల్లుతోందని అన్నారు. చంపిన వాళ్లే సంతాప సభ పెట్టినట్లుగా తమ పాలనలో తెలంగాణను సర్వనాశనం చేసినవాళ్లే ఇప్పుడు అభివృద్ధి గురించి ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్‌కు ఎటువంటి విజన్ లేదని, ప్రజల సంక్షమం అవసరం లేదని, కేవలం రాజకీయ అధికారం కోసమే, పదవుల కోసమే పాదయాత్రను నిర్వహిస్తుందని అన్నారు. బిపిఎల్ ఎవరి హయాంలో ప్రతిపాదించడం జరిగిందని, నిర్మాణం కాకపోవడానికి కారణమెవరని ప్రశ్నించారు. ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో రైతుల నుంచి వ్యవసాయ భూములను తీసుకొని మార్కెట్ విలువకు తగిన ధర చెల్లించలేదని అన్నారు. ఎ పవర్ హౌస్ మూసివేతకు, బి పవర్ హౌస్ మూసేసే పరిస్థితికి మీరు కారణం కాదా అని ఎమ్మెల్యే చందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సింగరేణి సంస్థలో 9 ఓసిపిలు ప్రారంభం అయ్యాయని, ప్రస్తుతం రామగుండంలో ఓసిపి 4 మూసివేయడం మూలంగానే దానికి బదులుగా ఓసిపి 5 ప్రారంభమైందని, రామగుండం ప్రాంతాన్ని బొందలగడ్డగా చేసిన ఘనత కాంగ్రెస్‌ది కాదా అని ఆయన ప్రశ్నించారు. స్పిన్నింగ్, వీవింగ్ మిల్లుల గొంతు కోసం బొంద పెట్టి, కాందిశీకుల ఆకలి చావులకు కారణమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా అని అన్నారు. సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, మేకల సదానందం, రమణారెడ్డి, బాలరాజ్‌కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, అచ్చ వేణు, నడిపల్లి మురళీధర్ రావు, జెవి రాజు, కలువల సంజీవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, చల్లా రవీందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, అనుముల కళావతి, శాంత లక్ష్మి తదితరులున్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో శాఖపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెల్గటూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,జెడ్పిటిసి బి.సుధారామస్వామి,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సర్పంచ్‌లు మెరుగు కొమురయ్య,బాలసాని రవి, ఎంపిటిసి సప్ప జ్యోతిరాజు,ప్యాక్స్ చైర్మన్లు గోళి రత్నాకర్,గూడ రాంరెడ్డి, ఐకెపి ఎపియం చంద్రకళ,చల్లురి రామచంద్రంగౌడ్,జూపాక కుమార్, కుమ్మరి వెంకటేష్,భోగే రాజయ్య,అన్నామనేని వెంకటేశ్వరరావు, నైనాల అజయ్,మాచర్ల రాజేంధర్,అలుగునూరి సత్యం,గౌరు తిరుపతి,పులి ఎల్లయ్య, ఎట్టం నర్సయ్య,బాలసాని సత్యం,కొప్పుల సురేష్,పెద్దూరి భరత్, గగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,మహేంధర్‌రెడ్డి,ముగాల సత్యం,దవుల లక్ష్మణ్,నైనాల అనిల్,ఐకెపి సెంటర్ నిర్వాహకురాలు కుమ్మరి సునీత,తహశీల్దార్ రమేష్,ఎంపిడివో సంజీవరావు,క్లస్టర్ ఏఇవో తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమం




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని జడ్పి సిఈవో గౌతంరెడ్డి అన్నారు. మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం సమీకృత కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భగా సీఈవో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. చలువ పందిళ్ల వాటర్ వంటి సౌకర్యలు ఏర్పాటు చేయాలన్నారు.తూకం కాంటలను బాగు చేసుకోవాలని అన్నారు. రబీ సీజన్ సజావుగా జరిగేందుకు సభ్యులందరు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కొనుగోలు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. డిఎం జితేంద్ర ప్రసాద్, డిఎస్‌వో జితేందర్ రెడ్డి,పాపారావు, సరిత, రవికుమార్, రజిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మొక్కలకు నీటి సరఫరా సక్రమంగా చేయాలి

**- ఆర్డీఒ వినోద్‌కుమార్**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** వేసవి ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా హరితరం మొక్కలు, నర్సరీలలో మొక్కలకు నీటి సరఫరా సక్రమంగా చేయాలని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని విట్టంపేట్, రంగారావుపేట్ గ్రామాలలో మంగళవారం వైకుంఠదామంలోని సౌకర్యాలు, నర్సరీలు, కంపోస్ట్ షెడ్ నిర్వహణలను తనిఖీ చేసియున్నారు. అలాగే విట్టంపేట్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎపిఒ తిరుపతి రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

